సాక్షి 24|7

వైఎస్ఆర్ జిల్లా

ఆదివారం 27-8-2017

ఎన్నా ళ్లకెన్నాళ్లకు..
కొండల పైనుంచి దూకుతున్న పాలకొండ జలపాతం



సిద్దవటం: ఉధృతంగా ప్రవహిస్తున్న పెన్నానది



పండగంత వాన



కడప: ఎన్‌జీఓ కాలనీలో పూజలందుకుంటున్న గణేషుడు

వినాయకచవితి జిల్లావాసులకు వాన పండుగైంది. పండుగ దగ్గరపడే కొద్దీ అందరిలోనూ ఒకటే ఆందోళన.. నిమజ్జనం ఎలా? అని. కానీ పండుగ ముందురోజు రాత్రే గణేశుడికి తోడుగా వరుణుడు కదిలొచ్చాడు. తుంపర జల్లులతో ప్రారంభమైన వాన గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు దడిపట్టి కురిసింది. పంటలకు ఊపిరి పోసే విధంగా జోరువాన కురవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది.. జిల్లాలోని పలు ప్రాంతాల్లో కుంభవృష్టి కురిసింది. వాగులు వంకలు పొంగిపొర్లాయి. కుందూ, పెన్నానదులు వరదెత్తాయి. - 2,16లో▶

మైదానం.. నత్తేనయం..!

క్రీడా వికాస్ కేంద్రాల ఏర్పాటులో అలసత్వం

- ✔ సహకరించని రెవెన్యూశాఖ
- ✔ మురుగుతున్న రూ.10 కోట్ల నిధులు
- ✔ ఆటలకు ఆటంకాలు..

క్రీడలకు ప్రాధాన్యం ఇస్తాం.. దేశం గర్వించదగ్గ క్రీడాకారులను తయారుచేస్తామంటూ తరచూ పాలకులు చెప్పే మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి.. ఆటలకు అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతూనే ఉన్నాయి. నిధులున్నా.. అధికారుల నిర్లక్ష్యం క్రీడాకారులకు శాపంగా మారుతోంది.. దాదాపు రూ.10కోట్లకు పైగా నిధులు ఉన్నప్పటికీ క్రీడామైదానాల పనులు ప్రారంభం కాలేదు సరికదా.. ఇప్పటి వరకు కనీసం మైదానం కోసం స్థలం కూడా కేటాయించకపోవడం చూస్తుంటే జిల్లాలో క్రీడాప్రగతి ఏస్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు..



కడప నగరంలో ఆధునీకరించనున్న డీఎస్ఏ స్టేడియం ఇదే

- 2లో

చేతులెట్లా ఆడాయమ్మా..! - 3లో

విలేకరులపై దాడి - 11లో

మైదానం.. నత్తేనయం..!

కడప స్పోర్ట్స్ : క్రీడామైదానాలకు నిర్లక్ష్యపు గ్రహణం పట్టుకుంది. నిధులున్నా.. పాలకుల చిత్తశుద్ధిలోపంతో అడుగు ముందుకు పడటం లేదు. దీంతో జిల్లా క్రీడాకారులకు నిరాశే మిగులుతుంది. వివరాల్లోకి వెళితే.. కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయంతో జిల్లాలో 5 ప్రాంతాల్లో క్రీడా వికాస్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అనుమతులు లభించాయి. జిల్లాలో కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, వేంపల్లి, రాయచోటి ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఒక్కో ప్రాంతంలో 6 ఎకరాల్లో రూ.2 కోట్ల నిధులతో మైదానాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ నిధులతో మైదానంలో వాకింగ్ ట్రాక్, అథ్లెటిక్ ట్రాక్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్‌బాల్, వాలీబాల్, లాంగ్‌జంప్, క్రికెట్ పిచ్ (నెట్స్‌తో కలిపి), వీటితో పాటు స్థానికంగా ప్రాచుర్యం పొందిన క్రీడలకు సంబంధించిన కోర్టులు, వీటికి అవసరమైన గదులు, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, విద్యుత్‌సౌకర్యం వంటివి ఏర్పాటు చేయాల్సి ఉంది. వీటన్నింటినీ ఏర్పాటు చేసేందుకు గరిష్ఠంగా 6 నెలల వ్యవధి కూడా ఇచ్చారు. వీటన్నింటినీ 2018 నాటికి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం కాగా.. లక్ష్య సాధనలో శాప్ అధికారులు వెనుకపడ్డారు. వీరికి రెవెన్యూ అధికారుల నుంచి సరైన సహకారం లేకపోవడంతో వీరు చేసేదేమీ లేక ఎదురుచూస్తున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం..



జిల్లాలో 5 ప్రాంతాల్లో క్రీడా వికాస్ కేంద్రాలు ఏర్పాటుకు స్థల సేకరణ కారణంగా కాస్త ఆలస్యం అవుతున్నాయి. దీనికి సంబంధించి ఇప్పటికే ఆయా మండలాల రెవెన్యూ అధికారులను స్థలం కేటాయించాలని కోరాం. స్థల సేకరణ విషయమై జేసీ–2 దృష్టికి తీసుకెళ్తాం. స్థల సేకరణ జరిగిన వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటాం.

– ఎం.ఎస్. ఉమాశంకర్, డీఎస్‌డీఓ, కడప

స్థల సేకరణలోనే..

2016–17కి గాను మంజూరైన నిధులను వాడుకోవడం సంగతి పక్కనపెడితే.. నేటికీ స్థలసేకరణ జరగకపోవడం గమనార్హం. దీనిపై పైన తెలిపిన ప్రాంతాల్లోని రెవెన్యూ సిబ్బందికి డీఎస్‌ఏ అధికారులు పలుమార్లు స్థలసేకరణపై లేఖలు రాసినా పట్టించుకునే నాథుడే లేడు. దీంతో కడప నగరంలో ప్రస్తుతం ఉన్న ప్రకాశం పంతులు డీఎస్‌ఏ స్టేడియంనే రూ.2 కోట్లతో ఆధునీకరించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. ఆ పనులు సైతం ప్రతిపాదనల దశలోనే ఉన్నాయి. ఇక వేంపల్లెలో కేటాయించాల్సిన 6 ఎకరాల స్థలం నేటికీ గుర్తించనేలేదు. జమ్మలమడుగులో పీఆర్ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైన పనులు ప్రారంభం కాలేదు. రాయచోటి, ప్రొద్దుటూరుల్లో ప్రతిపాదించిన స్థలం క్రీడాకారులకు అనువుగా లేకపోవడంతో మరో స్థలం చూపాలని రెవెన్యూ అధికారులను కోరినప్పటికీ స్పందన లేదు. దీంతో ఇప్పటికే స్థల సమస్యే తీరలేదు. ఇక పనులు ప్రారంభం ఎప్పుడు.. పూర్తయ్యేది ఎప్పుడో అధికారులకే తెలియాలి.

వానలే వానలు..

కడప అగ్రికల్చర్: బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనంతో జిల్లాలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు కురిసిన వర్షానికి పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. జిల్లాలో సరాసరి 67.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కడపలోని ఆర్టీసీ ఆర్‌ఎం ఆఫీసు సమీపంలోను, నాగార్జున హైస్కూల్ రోడ్డు, గురుకుల్ విద్యాపీఠ్‌రోడ్డు, పాతబస్టాండ్‌తో పాటు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. కడప శివార్లలోని గణేష్ గోడౌన్ వద్ద విద్యుదాఘాతానికి గురై మంచాల గంగిరెడ్డికి చెందిన పాడిపశువు, దూడ మృతి చెందింది. రాయచోటిలోని కొత్తపేటలో గోడకూలి చిన్నారి రిజ్వాన (4) మృత్యువాత పడింది. లింగాల మండలంలో మూడు ఇళ్లు కూలిపోయాయి. చాపాడు–నక్కలదిన్నె రహదారిలో గుండ్లవాగుకు వర్షపు నీరు పోటెత్తడంతో కాజ్‌వే కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. గుంత చీయ్యపాడులో వాగు చప్పట కొట్టుకుపోయింది. రాజుపాలెం మండలంలో వర్షం ధాటికి 40ఎకరాల్లోని పత్తి పంట దెబ్బతింది. మైదుకూరు, దువ్వూరు మండలాల్లో పసుపు పంటలో నీరు నిలిచినట్లు రైతులు తెలిపారు. కమలాపురం–ఖాజీపేట రహదారిలో పాగేరు వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు స్తంభించాయి. ప్రొద్దుటూరు–ఆళ్లగడ్డ రహదారిలోని మడుగు వంకపై నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి.

చేతులెట్లా ఆడాయమ్మా..!

- నీటి తొట్టిలో ముంచి పసికందును చంపిన తల్లి
- అనారోగ్యంతో బాధపడుతున్న కుమార్తె
- వైద్యం చేయించే స్తోమత లేకే చంపేశానన్న కన్న తల్లి

'నవ మాసాలు మోశావు.. పొత్తి కడుపులో నా చిట్టి కాళ్లతో తన్నితే భరించావు కదమ్మా.. నా కేమైనా అవుతుందేమోనని నెల నెలా ఆరోగ్య పరీక్షలు చేయించావు..నన్ను ఈ సమాజానికి పరిచయం చేయడానికి నువ్వు పురిటి నొప్పులను ఓర్చుకున్నావు.. నేను ఆరోగ్యంగా లేనని, అందంగా పుట్టలేదని, నన్ను ఎత్తుకోవడానికే మీరు భయపడేవారు.. ఇందులో నా పాపం ఏముందమ్మా..! దేవుడు పుట్టించాడు.. నేను పుట్టాను. నేను ఏడిస్తే పరితపించి..పరుగెత్తుకుంటూ వచ్చి పాలిచ్చేదానివి.. నన్ను నీళ్లలో ముంచి చంపడానికి నీకు చేతులెట్లా ఆడాయమ్మా.. నువ్వు ఇంత పని చేశావంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను.. ఎందుకంటే నువ్వు నా కన్న తల్లివి కాబట్టి'.. ఇది తల్లి చేతిలో తనువు చాలించిన ఓ చిన్నారి ఆత్మఘోష.


చిన్నారి మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ ఓబులేసు

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరులోని అమృతానగర్‌లో అనారోగ్యంతో ఉన్న ఐదు నెలల రోకియాను కన్న తల్లి హత మార్చిన సంఘటన ప్రతి ఒక్కరినీ కలచివేసింది. రూరల్ పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అమృతానగర్‌లో నివాసం ఉంటున్న షేక్ గైబూసాహెబ్ పాత టైర్ల దుకాణంలో పని చేస్తున్నాడు. అతనికి భార్య ఫాతిమాతో పాటు కుమారులు రిజ్వాన్ (5), రిహాన్ (4), కుమార్తె రోకియా (5 నెలలు) ఉన్నారు.

రోజు రోజుకు పెరుగుతున్న తల

రోకియాకు పుట్టుకతోనే ఆరోగ్యం సరిగా లేదు. ఈ క్రమంలో రెండు నెలల తర్వాత పాప తల రోజు రోజుకు పెద్దది అవుతూ వస్తోంది. దీంతో తల్లిదండ్రులు కడప రిమ్స్, ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చూపించారు. మెదడు, నరాల్లో నీరు చేరడం వల్ల తల పెద్దది అవుతోందని వైద్యులు తల్లిదండ్రులకు చెప్పారు. 10 రోజుల క్రితం తలలోని నీరు తీశారు. రోకియా పూర్తి స్థాయిలో కోలుకోవాలంటే తిరుపతి లేదా కర్నూలు లాంటి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చూపించాలని వైద్యులు సలహా ఇచ్చారు. ఇది కొంత మేర ఖర్చుతో కూడుకున్నదని చెప్పడంతో గైబూసాహెబ్ దంపతులకు ఏం చేయాలో పాలు పోలేదు. ఈ నెలాఖరులో కొంత డ్వాక్రా డబ్బు వస్తుందని, ఆ డబ్బుతో కుమార్తెకు వైద్యం చేయించాలని భార్యాభర్తలు చర్చించుకున్నారు. ఇంతలో తల్లి ఏం ఆలోచించిందో ఏమో గానీ శుక్రవారం రాత్రి చిన్నారిని ఇంట్లో ఉన్న నీటి తొట్టిలో ముంచి చంపింది.

రోజంతా కిడ్నాప్ హైడ్రామా

పాప తల్లి ఫాతిమా తన కుమార్తె కనిపించలేదని రోజంతా కిడ్నాప్ డ్రామా అల్లింది. గైబూసాహెబ్ శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ చేసుకొని పెన్నానగర్‌లో ఉంటున్న తన అమ్మగారింటికి వెళ్లాడు. కొద్ది సేపటి తర్వాత తన కుమార్తె కనిపించలేదని బంధువులు చెప్పడంతో అమృతానగర్‌కు వెళ్లాడు. ఇంటి సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్దకు వెళ్లి వచ్చేసరికి ఊయలలో ఉన్న కుమార్తె కనిపించలేదని భార్య భర్తకు తెలిపింది. దీంతో స్థానికులతో పాటు బంధువులు అమృతానగర్ పరిసర ప్రాంతాల్లో గాలించసాగారు. కొందరు పోలీసులకు సమాచారం అందించడంతో రూరల్ సీఐ ఓబులేసు, ఎస్ఐ చంద్రశేఖర్‌లు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చిన్నారిని ఎవరో కిడ్నాప్ చేశారని భావించిన పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి ప్రొద్దుటూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఫిర్యాదు ఇచ్చేందుకని గైబూసాహెబ్, ఫాతిమాలను పోలీసులు రూరల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వెళ్లారు. విచారణలో భాగంగా సుమారు అర్ధరాత్రి సమయంలో కుమార్తెను చంపినట్లు తల్లి అంగీకరించింది. కుమార్తె ఆరోగ్య పరిస్థితిని చూసి, వ్యాధి నయం చేయించే ఆర్థిక స్తోమత లేకపోవడం వల్లనే హత్య చేశానని ఆమె పోలీసు అధికారులతో తెలిపింది. కుమార్తె మృతదేహాన్ని నీటి తొట్టిలో వేసి, కనిపించకుండా మరో డబ్బాను కప్పినట్లు ఆమె చెప్పింది.


చిన్నారిని హత్య చేసింది ఈ ప్లాస్టిక్ నీటి తొట్టిలోనే

నా భార్య ఈ పని చేసిందంటే నమ్మలేకున్నా..

కుమార్తె రోకియాను తల్లి ఫాతిమా హత్య చేసిందని పోలీసు అధికారులు భర్తతో చెప్పగా ముందుగా అతను నమ్మలేదు. నా భార్య ఎందుకు మా పాపను చంపుతుందని అతను పోలీసులతో వాదించాడు. తర్వాత భార్యను అడగడంతో వాస్తవం తెలిసింది. 'ఎందుకు ఇంత పని చేశావ్.. అడుక్కొని అయినా మన పాపను ఆస్పత్రిలో చూపించే వాళ్లం కదా' అని భార్యతో అన్నాడు. అంద వికా రంగా ఉందనే కారణంతో గత కొన్ని రోజుల నుంచి తల్లి దండ్రులు పాపను సరిగా చూసుకునేవారు కాదని, ఎత్తుకోవడానికి కూడా వారు భయ పడేవారని స్థానికులు చెబుతున్నారు. చిన్నారి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఓబులేసు తెలిపారు.

విద్యుదాఘాతానికి గురైన వ్యక్తి మృతి

లక్కిరెడ్డిపల్లె: విద్యుదాఘాతానికి గురైన మండలంలోని దప్పేపల్లె కస్పాకు చెందిన మల్లికార్జున అనే వ్యక్తి శుక్రవారం రాత్రి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు దప్పేపల్లె గ్రామంలో నీరు–చెట్టు కింద చేపట్టిన పనులను కొలతలు వేసేందుకు సంబంధిత శాఖకు చెందిన అధికారులు మల్లికార్జునను కూలి పనికి తీసుకెళ్లారు. అతను కొలతలు వేసే ఇనుప స్కేలు పైకి లేపే క్రమంలో 11 కేవీ విద్యుత్ తీగలు తగులుకొని తీవ్రంగా గాయపడ్డాడు. కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

హత్య కేసులో నిందితుడు అరెస్ట్

రాజంపేట : పట్టణంలోని ఈడిగపాళెంకు చెందిన షాజహాన్ అనే వ్యక్తి మృతి కేసుకు సంబంధించి గౌస్‌బాషాను అరెస్టు చేసినట్లు సీఐ మురళీనాయక్ తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఈడిగపాళెంలో అన్నదమ్ముల ఆస్తుల విషయంలో జరిగిన గొడవలో గాయపడిన షాజహాన్ చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. ఈ సంఘటనకు సంబంధించి నిందితుడిని రాజంపేట రైల్వేస్టేషన్ వద్ద అరెస్టు చేసినట్లు వివరించారు.

యువకుడు ఆత్మహత్యా యత్నం


రిమ్స్‌లో చికిత్స పొందుతున్న మహేష్

కడప అర్బన్ / వేంపల్లె : వేంపల్లెకు చెందిన చౌడయ్య, సోమేశ్వరిల కుమారుడు చిన్నకొట్ల మహేష్ (26) అనే యువకుడు శనివారం ఇంటివద్ద విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వేంపల్లె ప్రభుత్వాసుపత్రికి తీసుకుని వెళ్లారు. ప్రాథమిక చికిత్స అనంతరం కడప రిమ్స్‌కు తరలించారు. బాధితుడి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మహేష్ ఎంఎస్‌సీ, బీఈడీ వరకు చదువుకున్నాడు. ఓ యువతిని ప్రేమించి జూలై 17న నందిమండలంలోని కొండగంగమ్మ గుడిలో వివాహం చేసుకున్నాడు. వేంపల్లె పోలీస్ స్టేషన్‌లో పెద్ద మనుషుల సమక్షంలో, యువతిని ఆమె తల్లిదండ్రులు వారి వెంట తీసుకెళ్లారు. కనీసం ఫోన్‌లో కూడా మాట్లాడించలేదని, తామిద్దరం మేజర్లమని, ఆమెను తన నుంచి విడదీయడాన్ని తట్టుకోలేకే ఈ చర్యకు పాల్పడ్డానని తెలిపాడు.

కారు ఢీకొని..

చాపాడు: ప్రొద్దుటూరు–మైదుకూరు జాతీయ రహదారిపై మండలంలోని అల్లాడుపల్లె క్రాసు రోడ్డు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఢీకొని సినీ ఫక్కీలో 25 మీటర్ల దూరం మేరకూ మోటారు సైకిల్‌ను ఈడ్చుకుపోగా లక్ష్మీపేటకు చెందిన భూమిరెడ్డి బాలిరెడ్డి (60) అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు, మృతుని కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు. .లక్ష్మీపేటలో చిల్లర దుకాణం నిర్వహించుకునే బాలిరెడ్డి మోటారు సైకిల్‌లో ప్రొద్దుటూరుకు వెళుతున్నాడు. ఇదే క్రమంలో ప్రొద్దుటూరుకు చెందిన ఏపీ10ఏడబ్ల్యూ8484 నెంబరు కారు మైదుకూరు నుంచి అధిక వేగంతో వస్తూ అల్లాడుపల్లె ఆర్చీ వద్ద ముందు వెళుతున్న బాలిరెడ్డి మోటార్ సైకిల్‌ను ఢీ కొంది. ఢీ కొన్న స్థలంలో మోటార్ సైకిల్ నుంచి కింద పడిన బాలిరెడ్డిని, అతని స్కూటర్‌ను 25 మీటర్ల దూరం మేరకూ కారు ఈడ్చుకుపోయింది. ప్రమాదంలో కారు కింద పడిన బాలిరెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి సమీపంలోని లక్ష్మీపేట ఉండటంతో విషయం తెలుసుకున్న కుటుంబీకులతో పాటు గ్రామస్తులంతా వచ్చి కన్నీటి పర్యంతమయ్యారు. మృతునికి భార్య దస్తగిరమ్మతో పాటు వివాహితులైన రెడ్డయ్యరెడ్డి, చిన్న రెడ్డయ్యరెడ్డి, రెడ్డమ్మ, చిన్న రెడ్డమ్మలు ఉన్నారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివశంకర్ తెలిపారు.


కారు ఢీ కొని టైరు కింద మృతి చెంది ఉన్న బాలిరెడ్డి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

- వినాయకుడి విగ్రహం వద్ద పూజలు నిర్వహించి కారులో వెళ్తుండగా..
- లారీ ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి
- తీవ్రంగా గాయపడిన దంపతులు


సంఘటన స్థలంలో మృత దేహాలు

వల్లూరు : కడప– తాడిపత్రి ప్రధాన రహదారిపై మండలంలోని తోల్లగంగనపల్లె వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కడప నగరం బెల్లంమండీ వీధికి చెందిన కొప్పోలు సునీల్ కుమార్ (34), నందలూరుకు చెందిన కృష్ణ తేజ (20) లు దుర్మరణం చెందారు. ఎస్ఐ భాస్కర్ రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కమలాపురం మండలం రామాపురం పుణ్యక్షేత్రంలో ఉన్న వేద పాఠశాలలో కర్నూలు జిల్లా ఆళ్లగడ్డకు చెందిన రాధాకృష్ణ గురువుగా పనిచేస్తున్నాడు. ఆయన వద్ద నందలూరుకు చెందిన కృష్ణతేజ వేద విద్యను అభ్యసిస్తున్నాడు. గురువు రాధా కృష్ణ, ఆయన సతీమణి రామలక్ష్మి, శిష్యుడు కృష్ణ తేజలు కడప నగరం బెల్లం మండీ వీధిలో వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొప్పోలు సునీల్ కుమార్‌తో కలిసి కారులో వీరు రామాపురం ప్రయాణిస్తుండగా విమానాశ్రయం సమీపంలోని తోల్లగంగన పల్లె వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో కారులోని సునీల్ కుమార్, కృష్ణతేజలు అక్కడికక్కడే మృతి చెందారు. రాధా కృష్ణ, ఆయన సతీమణి రామలక్ష్మిలు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో వీరిని చికిత్స నిమత్తం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా సునీల్ కుమార్ కడప నగరంలో ప్రముఖ వ్యాపారిగా స్థానికులు తెలిపారు . ఇతనికి భార్య , ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. దీంతో కడప నుంచి భారీ సంఖ్యలో బంధు మిత్రులు ఆయనను చూసేందుకు తరలి వచ్చారు.

రిమ్స్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు


కడప అర్బన్ : కడప– కమలాపురం రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాధాకృష్ణ అతని భార్య రామలక్ష్మిలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిని వల్లూరు ఎస్ఐ భాస్కర్ రెడ్డి రిమ్స్‌లో చేర్పించారు.


గాయపడిన రాధాకృష్ణ, రామలక్ష్మి

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

సృజనకు ఆహ్వానం

- డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం ఇగ్నైట్ అవార్డుల పోటీ
- 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు గడువు



బద్వేలు: విద్యార్థులు, బాలలు తమ సృజనాత్మక సాంకేతిక ఆలోచనలను అవిష్కరించేందుకు నేషనల్ ఇన్నోవేషన ఫౌండేషన్ అవకాశం కల్పిస్తోంది. దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కాలం ఇగ్నైట్–2107 పేరిట జాతీయ స్థాయి అవార్డులు అందించనున్నారు.విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తే విజేతలుగా నిలవొచ్చు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ అనేది కేంద్ర, సాంకేతిక శాఖకు చెందిన స్వయం ప్రతిపత్తి ఉన్న సంస్థ. ఇది హానీబా నెట్‌వర్క్, ఎన్‌ఆర్ ఐఎస్టీ, సీబీఎస్సీ సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తుంది. గత తొమ్మిదేళ్ల కాలంలో విద్యార్థుల నుంచి 1,54,500 దరఖాస్తులు రాగా వీటిలో ఉత్తమమైన 201 మందిని ఎంపిక చేసి అవార్డులను అందజేశారు. ఏటా అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని పిల్లల సృజనాత్మకత, వినూత్న అవిష్కరణల దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. అదే రోజు విజేతల వివరాలను ప్రకటిస్తారు. అవార్డు పొందిన ప్రాజెక్టులు, ఆలోచనలు, అవిష్కరణల ప్రదర్శన కూడా ఉంటుంది.

అవార్డుల లక్ష్యమిదే

- విద్యార్థుల్లో సృజనాత్మకత దాగి ఉంటుంది. వారు వేసే మౌలిక ప్రశ్నలను ఎందుకు ఆపాలి. పాత ప్రాజెక్టుల ఆలోచనల్లోనే ఎందుకు ఉండాలి. వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను పెంచి సామాజిక నాయకులుగా ఎదిగేలా చేయాలి.
- వారి కుటుంబాలు, ఇరుగు పోరుగు, సామాజికంగా వెనుకబడిన వారి సమస్యలను పరిష్కరించే ఆలోచనలను వృద్ధి చేయాలి. సంప్రదాయక విజ్ఞానాన్ని, విధానాలను నేర్చుకునేందుకు ప్రోత్సహించాలనే లక్ష్యంతో పోటీలు నిర్వహిస్తారు.
- విద్యార్థులు, పిల్లలు తమ కుటుంబ పెద్దల నుంచి, ఇరుగు పొరుగు నుంచి సంప్రదాయక విజ్ఞాన విధానాలను పరిశీలించేలా ప్రోత్సహించడం, వైజ్ఞానిక సంప్రదాయ వారసత్వాన్ని ఒక తరం నుంచి మరో తరానికి అందించడం ఈ కార్యక్రమ లక్ష్యం

పోటీలో పాల్గొనాలంటే:

- 12వ తరగతి(ఇంటర్) విద్యాస్థాయి వరకు, 17 ఏళ్ల వయస్సులోపు ఉన్న బడిలోని విద్యార్థులు, బడి వెలుపల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు.
- విద్యార్థులు వారి సొంత సృజనాత్మక ఆలోచనలను, అవిష్కరణలను పంపాలి. అన్ని విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొనవచ్చు. ఒకరు ఎన్ని ఆలోచనలు, అవిష్కరణలనైనా పంపవచ్చు. బృందాలుగా కూడా సమర్పించవచ్చు.

ఈ నెల 31లోగా తమ ఎంట్రీలను పంపాలి. గడువు తర్వాత వచ్చే ఎంట్రీలను వచ్చే ఏడాది పోటీలకు పరిగణనలోకి తీసుకుంటారు.

ఆన్‌లైన్‌లో ఇలా...:

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా అధికారిక వెబ్‌సైట్ ఎన్‌ఐఎఫ్.ఓఆర్‌జీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి.

- కనిపించే ముఖచిత్రంలో కింది భాగంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం ఇగ్నైట్ కాంపిటేషన్ అనే కాలం క్లిక్ చేయాలి.
- అక్కడ మీ వివరాలు, మీ ఐడియా నమోదు చేయాలి. ప్రాజెక్టుకు సంబంధించిన పత్రాలు అప్‌లోడ్ చేయాలి. పక్కనే ఉన్న క్యాప్చా కోడ్ నమోదు చేసి సబ్‌మిట్ క్లిక్ చేయాలి.

మరిన్ని వివరాలను వెబ్‌సైట్ నుంచి తెలుసుకోవచ్చు. 2008 నుంచి 2016 వరకు అవార్డు పొందిన వివరాలు, ప్రాజెక్టుల గురించి తెలుసుకోవచ్చు. వీటిని చూస్తే ఎలాంటి ప్రాజెక్టు, అవిష్కరణలు చేయాలనే విషయమై అవగాహన ఏర్పడవచ్చు.

90వేల మందికి కంటిపరీక్షలు

నందలూరు: భారతదేశం మొత్తంమీద 50 ఏళ్లు దాటిన 90వేల మందికి కంటిపరీక్షలు నిర్వహించనున్నట్లు ఏఐఎంఎస్ ఢిల్లీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వివేక్‌గుప్తా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పాటూరులో గ్రామస్తులకు కంటిపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీకి చెందిన నేషనల్ బ్లైండ్‌నెస్ హెల్త్‌సెంటర్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఢిల్లీ ఏఐఎంఎస్ ఐ సెంటర్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ వశిష్ట ఆదేశాల మేరకు సర్వే నిర్వహిస్తున్నమని అన్నారు. హైదరాబాద్‌కు చెందిన పుష్పగిరి విట్రో రీజినల్ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షులు డాక్టర్ విశ్వనాథ సహకారం తీసుకున్నట్లు చెప్పారు. తెలంగాణాలోని వరంగల్ జిల్లాలో సర్వే పూర్తిచేశామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కడపజిల్లాలోని 50 గ్రామాలను ఎంచుకున్నట్లు తెలిపారు. అందులో నందలూరు మండలం పాటూరు, గొల్లపల్లెలు ఉన్నాయన్నారు. సర్వే నివేదికలను కేంద్ర, వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న, రాజంపేటకు చెందిన ఆఫీసర్ చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక ఏఎన్‌ఎంలు హేమలత, పార్వతీబాయి, హెల్త్‌అసిస్టెంట్ క్రిష్ణఫర్, ఆశావర్కర్లు రేణుక, యల్లమ్మ, శిల్పలు పాల్గొన్నారు.



కళ్లను పరీక్షిస్తున్న డాక్టర్ ప్రసన్న

చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ ఆస్పత్రి ప్రారంభం

తిరుపతి మెడికల్: తిరుపతి భవానీనగర్‌లో చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ ఆస్పత్రి శనివారం ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నై చర్చి ఫాస్టర్ అబ్రహమ్ థామస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ థామస్, చర్చి ఫాస్టర్ అబ్రహమ్ థామస్ మాట్లాడుతూ చెన్నై ఫెర్టిలిటీ సెంటర్‌లో అత్యాధునికమైన వైద్య పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. సంతానం లేని వారికి సమగ్ర చికిత్స ద్వారా సంతాన సాఫల్యం పొందేలా తమ సంస్థ విజయవంతంగా చికిత్సలు అందిస్తుందన్నారు. ఆస్పత్రి ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం ఆస్పత్రిలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సంతానం లేని దంపతులు మెడికల్ క్యాంప్‌లో పాల్గొనాలని కోరారు.



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న అబ్రహాం థామస్

కొమ్మా ఆటో గ్యారేజ్ ప్రారంభం

కడప కార్పొరేషన్:

కడప నగర శివార్లలో వినాయక నగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కొమ్మా ఆటో గ్యారేజ్‌ను ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్. గంగిరెడ్డి, కొమ్మా అచ్చమ్మ, కొమ్మా జనార్ధన్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో తమదైన శైలిలో సేవలందిస్తున్న కొమ్మా ఫ్యామిలీ ఆటోమొబైల్ రంగంలో ప్రవేశించడం అభినందనీయమన్నారు. ఆటో గ్యారేజ్ మేనేజింగ్ డైరెక్టర్ కొమ్మా రామ్ పవన్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఆటో గ్యారేజ్‌లో అన్ని కంపెనీలకు సంబంధించిన కార్లకు నాణ్యతో కూడిన సర్వీసు, మరమ్మతులు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొమ్మా ప్రణీత్‌రెడ్డి, డాక్టర్ కొమ్మా సింధూర, డాక్టర్ చల్లా సూర్య ప్రకాశ్‌రెడ్డి, మహీంద్ర ఫస్ట్ చాయిస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఇంజినీర్ ఎన్. గంగిరెడ్డి

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –ఖాళీ లేవు,రూ.50 గదులు –ఖాళీ లేవు

రూ.100 గదులు–ఖాళీ లేవు,రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు : సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు

వసంతోత్సవం–ఖాళీ లేవు, ఆర్జిత బ్రహ్మోత్సవం–ఖాళీ లేవు

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

వైఎస్‌ఆర్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

33.3°/23.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్


ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	కాకినాడ ఎలక్షన్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	కాకినాడ ఎలక్షన్
ఉ.11.30	కాకినాడ ఎలక్షన్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కాకినాడ ఎలక్షన్
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
సా.06.30	పండగ వేళ
రా.07.30	స్టార్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ

ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో

ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.




స్టార్ మూవీస్

ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్


ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా

ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కడప అర్బన్- దుర్గాప్రసాద్ : 98496 52908 అగ్రికల్చర్- ప్రభాకర్‌రెడ్డి : 97053 47653, సెవెన్ రోడ్స్- ఫణి : 91775 86087, కార్పొరేషన్- కిశోర్ : 98666 38987, కల్చరల్- పవన్ : 98855 06765, స్పోర్ట్స్- నాగరాజు: 9059851188, రూరల్- విశ్వప్రసాద్: 9705347649, ఎడ్యుకేషన్ - యల్లారెడ్డి : 8008003074 కోటిరెడ్డి సర్కిల్-జయరాజ్:9010278698, వైఎస్ఆర్ సర్కిల్- కొండయ్య : 9866930982



సమస్యల్లో విజయనగర్ కాలనీ



డ్రైనేజీ కాలువ, సిమెంటురోడ్డుకు నోచుకోని విజయనగర్ కాలనీలోని ఓ వీధి

విజయనగర్ కాలనీ (కడప కోటిరెడ్డి సర్కిల్) :

చిన్నపాటి వర్షానికే నగర ప్రజలకు నరకం కనిపిస్తోంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరంలోని లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. ముఖ్యంగా 44వ డివిజన్‌లోని విజయనగర్ కాలనీలో సమస్యలు చుట్టుముట్టాయి. కాలనీలో ఎక్కడ చూసిన వర్షపు

ఇబ్బందుల్లో కాలనీ వాసులు

నీరు నిలబడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముందునుంచే ఈ ప్రాంతం సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురికి నీరు వర్షపు నీటితో కలిసి రోడ్డు పైకి చేరింది. దీంతో ముక్కుపుటాలదిరే దుర్వాసనను భరించలేకున్నామని స్థానికులు వాపోయారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ఇళ్ల నుంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికితోడు సమీప ప్రాంతంలోనే ముళ్ల కంపలు, చెత్తాచెదారాలు పేరుకుపోవడంతో పాములు, ఇతర విష పురుగులు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి ప్రయోజనం లేకపోకపోయిందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రోడ్లపైకి రాలేకపోతున్నాం



ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా మేం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మా నివాసాలు కార్పొరేషన్ పరిధిలో ఉన్నప్పటికీ కాలనీ ప్రాంతం కనీసం సిమెంటు రోడ్లకు నోచుకోలేదు. వర్షం నీరు కారణంగా బయటికి రాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

- రామకృష్ణనాయక్, విజయ్‌నగర్ కాలనీ, కడప

జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి



నగర సపరిధిలోని విజయ్‌నగర్ కాలనీ ప్రాంతంలో డ్రైనేజీ సౌకర్యం లేకపోగా, ప్రస్తుతం కురుస్తున్న వర్షం కారణంగా దోమల బెడద అధికంగా ఉంది. ఈ కారణంగా కాలనీవాసులను జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. దీనికితోడు రాత్రి సమయాల్లో ఈ ప్రాంతంలో విష పురుగులు సంచరిస్తున్నాయి. దీంతో బయటికి రావాలంటేనే భయపడాల్సి వస్తోంది.

- రాణి, స్థానికురాలు, విజయనగర్ కాలనీ, కడప

జర్నలిస్టులపై దాడి శోచనీయం

కడప కోటిరెడ్డి సర్కిల్ : వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వార్తల సేకరణకు వెళ్లిన జిల్లాలోని చెన్నూరు సాక్షి విలేకరి పాలకొండ్రాయుడు తోపాటు మరో పాత్రికేయునిపై దాడి చేయడం శోచనీయమని జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. దాడికి పాల్పడిన వారిని తక్షణమే అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వారి పట్ల కఠినంగా వ్యవహారించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి – ఏపీజేఎఫ్

చెన్నూరులో పాత్రికేయులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలని ఏపీ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు భూమిరెడ్డి శ్రీనాథరెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రోజురోజుకు జర్నలిస్టులపై దాడులు జరుగుతుండడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

రైల్వే భద్రత దేశ భద్రతతో సమానం



రైల్వేశాఖకు సంఘీభావం తెలుపుతున్న అధికారులు, ఉద్యోగులు

కడప కోటిరెడ్డి సర్కిల్ : రైల్వేభద్రత దేశ భద్రతతో సమానంగా గుర్తించాలని గుంతకల్లు సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డిప్యూటీ డివిజనల్ సెక్రటరీ డి.నరసింహా రెడ్డి, కడప స్టేషన్ మేనేజర్ నజీరుద్దీన్ తెలిపారు. శుక్రవారం కడప రైల్వేస్టేషన్‌లో నందలూరు నుంచి ముద్దనూరు వరకు పనిచేస్తున్న సుమారు 60 మంది స్టేషన్ మాస్టర్లు, పాయింట్ మెన్లు ఈ కార్యక్రమంలో పాల్గొని రైల్వేశాఖకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే ఆస్తులకు తగిన భద్రత కల్పించడంలో అధికారులు, సిబ్బంది తమవంతుగా సహకారాన్ని అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ చైర్మన్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ జాఫర్ హుసేన్, అసిస్టెంట్ సెక్రటరీ విజయ్‌కుమార్‌బాబు, కోశాధికారి అమర్‌నాథ్ పాల్గొన్నారు.

బీమా పాలసీలపై జీఎస్టీ రద్దు చేయండి

కడప కల్చరల్ : ఎల్ఐసీ పాలసీలపై జీఎస్టీ వద్దని ప్రముఖ సాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత కేతు విశ్వనాథరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీకి వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం దేశ వ్యాప్తంగా చేపట్టిన సంతకాల సేకరణలో భాగంగా ఆయన ప్రత్యేకంగా మెమోరాండంపై సంతకం చేసి పంపారు. కేంద్ర ప్రభుత్వం జులై 1 నుంచి దేశ వ్యాప్తంగా అమలులోకి తెచ్చిన జీఎస్టీ పన్నుల విధానంలో భాగంగా ఎల్ఐసీ పాలసీలపై విధించిన జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని కోరారు. అనంతరం బీమా ఉద్యోగులు టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులురెడ్డిని కలిసి ఎల్ఐసీలో జీఎస్టీ అమలుకు వ్యతిరేకంగా సంతకం సేకరించారు. జీఎస్టీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ప్రజలు, పాలసీదారులు, ప్రముఖుల నుంచి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టామని, ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ కడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి అన్నారు. పెన్షనర్ల అసోసియేషన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, ఉద్యోగుల సంఘం నాయకులు మద్దిలేటి, అవనాధం శ్రీనివాస్, కేసీఎస్ రాజు, అయ్యవారురెడ్డి, నర్సయ్య, చెంద్రాయుడు, శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బుడగజంగం కాలనీలోని ఇళ్లు జలమయం

కడప కోటిరెడ్డి సర్కిల్ : నగర శివార్లలోని బుడగజంగం కాలనీ జలమయమైంది. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈ ప్రాంతంలోని ఇళ్లల్లోకి నీరు ప్రవేశించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా లోహియానగర్, యానాదికాలనీ, ఎస్‌బీఐ కాలనీలతోపాటు బుడగజంగం కాలనీ ప్రాంతం చిన్నపాటి వర్షానికి చెరువులనే తలపిస్తోంది. అధికారులు ఆయా ప్రాంతాలను సత్వరమే సందర్శించి తమ ఇబ్బందులను తొలగించాలని స్థానికులు పి.మహేష్, శాంతమ్మ, రవితేజ, లీలావతి, చెన్నడు తదితరులు అధికారులకు విన్నవించారు.

హోంగార్డు సతీమణికి రూ. 15 వేలు పరిహారం

కడప అర్బన్ : జిల్లా పోలీసు యంత్రాంగంలో హోంగార్డుగా పని చేస్తున్న లక్ష్మయ్య (హెచ్‌జీ 863) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆయన సతీమణి తిరుపతమ్మకు అదే నెంబరుతో హోంగార్డు నియామక పత్రాన్ని ఎస్పీ బాబూజీ అందజేశారు. అలాగే తక్షణసాయం కింద ఆమెకు శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో రూ. 15 వేల చెక్కును పంపిణీ చేశారు. ఆర్ఐ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఆర్ఎస్ఎఫ్ నాయకులు

వైవీయూ : నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి అఫిలియేషన్ పొందేందుకు ప్రయత్నించిన కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం. నాగార్జున, వైవీయూ కన్వీనర్ భరత్ డిమాండ్ చేశారు. శనివారం వైవీయూలో వారు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పరిధిలో పలు కళాశాలలు నకిలీ డాక్యుమెంట్లతో గుర్తింపు పొందేందుకు ప్రయత్నం చేశారని.. అన్ని విషయాలు తెలిసి కూడా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఎంటని ప్రశ్నించారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తీసుకువస్తున్న విద్యార్థి సంఘాలను అభినందించాల్సిన అధికారులు విద్యార్థి సంఘాల పట్ల వ్యవహరించే తీరు సరిగాలేకపోవడం బాధాకరమన్నారు. అధికారులు స్పందించకపోతే ఉద్యమించడంతో పాటు న్యాయపోరాటం కూడా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెంకటరమణ, జగదీష్ పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సాకు ఘనంగా నివాళి

కడప సెవెన్‌రోడ్స్ : మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకుని నగరంలోని ఆమె విగ్రహానికి థెరిస్సా వికలాంగుల సేవా సంఘం కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. దేశానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బి.ప్రసన్నకుమార్, ఏపీ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు వెంకట్రామిరెడ్డి కొనియాడారు. ఆ తర్వాత చౌడేశ్వరీ వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎ.చిన్నసుబ్బయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి బీఎన్ బాబు, నగర అధ్యక్షుడు మాతయ్య, డాక్టర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ జన్మదినాన సేవా కార్యక్రమాలు



వృద్ధులకు అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు

చాపాడు: కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం చాపాడు సమీపంలోని కాశినాయన వృద్ధాశ్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు రవిశంకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైదుకూరు పట్టణ అధ్యక్షులు ధనపాల రవి, నాయకులు గోశెట్టి లక్షుమయ్య, రాకెట్‌ఆలం, ఆశ్రమ నిర్వాహకులు వెంకటయ్య, లక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వీరబ్రహ్మం

బద్వేలు అర్బన్ : పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నాలుగు రోడ్ల కూడలిలో జంక్షన్ ఏర్పాటు చేసే క్రమంలో ఆయా ప్రాంతాల్లోని వ్యాపారులు అధికారులకు సహకరించాలని రాజంపేట ఆర్డీఓ వీరబ్రహ్మం పేర్కొన్నారు. శనివారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఎన్‌హెచ్ అధికారులు, బద్వేలు, గోపవరం తహసీల్దార్లతో కలిసి వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ స్థలాల్లో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాల్సి ఉంటుందని సూచించారు. దీనికి వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. ఇందుకు వ్యాపారులు తమకు రెండు అడుగుల మేర కొలతలు మార్పు చేయాలని, లేనిపక్షంలో తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆర్డీఓ దృష్టికి తీసుకురాగా అందులో తమ ఉత్సాహం ఏమీలేదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకోవాలని తిరస్కరించారు.ఎన్‌హెచ్ ఈఈ ఓబుల్‌రెడ్డి, డీఈ శ్రీనివాసమూర్తి, ఏఈ రఘుబాబు, బద్వేలు, గోపవరం మండల తహసీల్దార్లు మాధవకృష్ణారెడ్డి, నరసింహులు, గోపవరం డీటీ దస్తగిరయ్య పాల్గొన్నారు.

బీసీలకు అన్ని విధాలా చేయూతనందించాలి



సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జునకు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

ప్రొద్దుటూరు : బీసీ వర్గాలకు చెందిన వారికి అన్ని విధాలా చేయూతనందించాలని బీసీ రాజకీయ సంకల్ప సభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున తెలిపారు. ఈనెల 10న ప్రారంభమైన యాత్ర శనివారం ప్రొద్దుటూరుకు చేరింది. ఇందులో భాగంగా మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నినాదాలు చేసి సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జునకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు అయినా బీసీలు నేటికీ సామాజికంగా, సాంస్కృతిక పరంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, ఉద్యోగ, రాజకీయాల్లో తగిన గుర్తింపుకు నోచుకోలేదని తెలిపారు. దీనికి ప్రభుత్వాల అస్తవ్యస్త విధానాలే కారణమన్నారు. ఓబీసీ సంఘం రాయలసీమ అధ్యక్షుడు జీకే మునెయ్య, బీసీ మహాసభ మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ జి.నరసింహులు, జిల్లా శాలివాహన సంఘం నాయకుడు వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటు కన్వీనర్ సుబ్రమణ్యం, ప్రొద్దుటూరు కన్వీనర్ నరసయ్య, శివకళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ద్వారానే పార్శిల్ సేవలు

కడప అర్బన్ : ఆర్టీసీతోపాటు అనుబంధంగా ఉన్న ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీసు విభాగం పూర్తిగా రద్దయిందని, ఈనెల 27వ తేదీ నుంచి ఆర్టీసీ ఆధ్వర్యంలోనే పార్శిల్ విభాగం పూర్తి స్థాయిలో పనిచేస్తుందని, కడప ఈడీ రామారావు తెలిపారు. శనివారం పార్శిల్ విభాగం కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆర్టీసీ కడప డీఎం గిరిధర్ రెడ్డి, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

తప్పని కడగండ్లు



కరువుతో అవస్థలు పడుతున్న రైతుకు వారం రోజులుగా కురుస్తున్న వర్షం ఊపిరి పోసింది. కుంటలు, చెరువుల్లోకి నీరు చేరడంతో సంతోషించారు. అయితే వారి ఆనందం గండ్ల రూపంలో నీరుగారింది.



పెద్దకుంట చెరువుకటవపై నుంచి పారుతున్న నీరు
(ఇన్‌సెట్) బాపనకుంటకు గండిపడిన దృశ్యం

- గండ్లతో నీరు వృథా.. అన్నదాతకు తప్పని వ్యథ
- పట్టించుకోని అధికార యంత్రాంగం

రాయచోటి:

రాష్ట్ర ప్రభుత్వం నీరు–చెట్టు పథకం కింద కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సాగునీటి వనరులను బాగు చేస్తున్నామంటూ తెలుగు తమ్ముళ్ల జేబులు నింపుతోంది. అడిగేవారు లేకపోవడంతో అధికార పార్టీ నాయకులు కోట్ల రూపాయలను బిల్లుల రూపంలో స్వాహా చేస్తున్నారే తప్ప రైతులకు ఉపయోగపడే చెరువులు, కుంటలను బాగు చేయిద్దామన్న ఆలోచన కనిపించలేదు. రాయచోటి ప్రాంతంలో కురుస్తున్న చిన్న పాటి వర్షాలకే చెరువులు, కుంటల కటవలకు గండ్లుపడి నీరు వృథాగా పోతోంది.వృథా నీటికి అడ్డుకట్ట వేద్దామన్న ఆలోచనను అధికారులు గాలి కొదిలేశారు. రాజకీయ జోక్యం కారణంగా కొన్ని చెరువులు, కుంటలకు మరమ్మతులు చేయలేదు. చేసిన పనులు కూడా నాసిరకంగా ఉండడంతో వచ్చిన కొద్దిపాటి నీటికే గండ్లు పడుతున్నాయి. రాయచోటి–కడప జాతీయ రహదారి పక్కనే ఉన్న అటవీశాఖ కార్యాలయం సమీపంలోని బాపనకుంట చెరువుకు గండిపడి నాలుగు రోజులు కావస్తోంది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేదంటూ ఆయకట్టు రైతులు వాపోతున్నారు. రాయచోటి–వేంపల్లె మార్గంలోని పాతగొర్లపల్లె వద్ద ఉన్న పెద్దకుంటచెరువు కటవ ఎప్పుడు తెగిపోతుందోనన్న భయంతో రైతులు ఉన్నారు. అలుగును తొలగించి రింగ్‌రోడ్డు నిర్మించారు. తర్వాత అలుగు నిర్మాణం చేయడం అధికారులు మరిచిపోయారు... అక్కడ అధికారపార్టీ నాయకునికి అనుకూలమైన రైతులు లేకపోవడం వల్లే ఇలా చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వర్షాలు కురుస్తాయన్న నమ్మకంతో చెరువుల కింద వరినార్లు కూడా వేసుకున్నామని, వచ్చిన నీరు బయటకు వెళుతుండడంతో ఈ ఏడు కూడా పంటలు పండుతాయన్న నమ్మకం లేదని ఆయకట్టు రైతులు మదన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న చెరువులు, కుంటల కటవలకు మరమ్మతులు చేయాలని, వర్షం నీటిని నిల్వ చేసి రానున్న రోజుల్లో సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు...


మొరవ నిర్మించాలి



రింగురోడ్డు వేసే సమయంలో పెద్దకుంటచెరువుకు ఉన్న అలుగుపైనే రోడ్డు వేశారు. తర్వాత అధికారులు మొరవ(అలుగు)ను నిర్మించలేదు. దీంతో కటవపై నుంచి నీళ్లు మా పొలంలోకి వస్తున్నాయి. ఉన్న కాస్త పొలం కూడా కోసుకపోతోంది. కిందనున్న మడి కయ్యలు దెబ్బతింటున్నాయి. మాకు నష్టపరిహారం చెల్లించాలి. మొరవను నిర్మించాలి. పొలం అనుకుని కాలువను తీసుకెళితే బాగుంటుంది. ఈ విషయం అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదు.

– అమరావతి, మహిళా రైతు

అధికారులు స్పందించాలి



జాతీయ రహదారి పక్కనే ఉన్న బాపనకుంట చెరువుకు గండిపడి నీరంతా వృథాగా పోతోంది. నాలుగు రోజుల కిందట కటవకు గండిపడిందని రాయచోటి అధికారులకు చెప్పినా ఇంతవరకు పూడ్చలేదు. చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఇబ్బందిగా మారింది. ఉన్న నీరంతా వెళ్లిపోతే పంటలను ఎలా సాగుచేసుకోవాలో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు గండిని పూడ్చితే రానున్న వర్షాలకైనా చెరువు నిండి సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుంది.

– హరిప్రసాద్, రైతు

ఎస్సీ ఎస్టీ సంక్షేమానికే సబ్‌ప్లాన్ నిధులు

కలెక్టర్ బాబూరావునాయుడు



మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

కడప సెవెన్‌రోడ్స్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్‌ప్లాన్ నిధులను ఎస్సీ ఎస్టీ వర్గాలకే అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాబూరావునాయుడు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సబ్‌ప్లాన్‌పై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఎస్సీ ఎస్టీలను మిగతా వారితో పాటు సమానంగా అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం పలుకార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇందులో భాగమే ఉప ప్రణాళిక అని పేర్కొన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖలో 16.23 శాతం షెడ్యూల్ కులాలకు, 2.63 శాతం తెగల ప్రజలకు నిధులు ఖర్చు చేయాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం, జాప్యం చేయకుండా ఆయా శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు.. విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యులు శివారెడ్డి మాట్లాడుతూ సబ్‌ప్లాన్ గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. మరో సభ్యుడు మల్లేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సబ్‌ప్లాన్ గురించి వివరించారు. డీఆర్వో నరసింహా రావు, సీపీఓ తిప్పేస్వామి, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు శేఖర్, రామచంద్రుడు, చంద్రకాంత్, నారాయణ, గంగయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

అంతర్జాలంలో పదోన్నతుల జాబితా

డీఈఓ పొన్నతోట శైలజ

కడప ఎడ్యుకేషన్: జిల్లాలో పనిచేయుచున్న వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన జనరల్, ఉర్దూ సీనియారిటి జాబితాను కడప డీఈఓ అంతర్జాలంలో ఉంచినట్లు డీఈఓ పొన్నతోట శైలజ తెలిపారు. జనరల్ సీనియారిటీ జాబితాలోని వ్యాయామ ఉపాధ్యాయులు 10వ తగరతి, ఇంటర్, లేదా డిగ్రీలో ఎదేని ఒక సబ్జెక్టుగా ఉర్దూ చదవి ఉండాలన్నారు. అర్హతలు ఉన్నవారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, సర్వీస్ రిజిస్టర్‌లతో ఈనెల 30వ తేదీ ఉదయం 10 గటలకు డీఈఓ కార్యాలయంలో హాజరు కావాలని డీఈఓ సూచించారు.

ఆర్టీపీపీలో పైనుంచి కింద పడి కార్మికుడు మృతి

ఎర్రగుంట్ల : ఆర్టీపీపీలోని 600 మెగావాట్ల ప్రాజెక్టులో పనిచేస్తుండగా ప్రమాదశాత్తు పైనుంచి కింద పడి ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చాటెలాల్(22) అనే కార్మికుడు మృతి చెందినట్లు కలమల్ల ఎస్‌ఐ రవికుమార్ తెలిపారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన చాటేలాల్ 600 మెగావాట్ల ప్రాజెక్టులోని 44 మీటర్ల ఎత్తులో గల మిల్ బంకర్‌లో గల బాయిలర్‌లో 22 మీటర్ల ఎత్తులో రంగు వేస్తున్నాడు. ప్రమాదశాత్తు పైనుంచి కాలు జారి కింద ఉన్న సిమెంట్ స్లాబ్‌పై పడ్డాడు. వెంటనే ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మృతి చెందిన చాటేలాల్



ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

కడప కోటిరెడ్డి సర్కిల్ : వంటశాలలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని గుంతకల్లు రైల్వే చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ సూచించారు. శుక్రవారం రైల్వే స్వచ్ఛత పక్షోత్సవాలలో భాగంగా ఆయన రైల్వేస్టేషన్ వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులకు స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. రుచికరమైన ఆహారాన్ని అందించి రైల్వేశాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడీఎం శ్రీనివాస్, చీఫ్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సీసీఐ మోహన్‌దాస్, స్టేషన్ మేనేజర్ ఎస్ఎం నజీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



వంట పనిచేసే వారికి సూచనలిస్తున్న చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ రమేష్

రవాణాశాఖ సేవలన్నీ ఆన్‌లైన్!

- ఈ నెలాఖరుకు పూర్తి
- త్వరలో కడప-రేణిగుంట రహదారిలో ప్రమాదాల సూచికలు
- డీటీసీ మల్లెపల్లె బసిరెడ్డి వెల్లడి



మాట్లాడుతున్న డీటీసీ బసిరెడ్డి

కడప అర్బన్ : రవాణా శాఖ ద్వారా ప్రస్తుతం పొందుతున్న 86 సేవలలో ఇప్పటికే 70 సేవలు ఆన్‌లైన్ అయ్యాయనీ, ఈనెలాఖరు లోగా అన్నీ ఆన్‌లైన్ కానున్నాయని డీటీసి మల్లెపల్లె బసిరెడ్డి వెల్లడించారు. ఆన్‌లైన్ సేవలన్నీ 'ఏపీఆర్టీఏ.ఈప్రగతి.ఓఆర్జీ' వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. శనివారం తమ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కడప- రేణిగుంట రహదారిలో జిల్లా పరిధిలోని 119 కిలోమీటర్ల పరిధిల్లో భారీగా ప్రమాదాల సూచికల ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం ఇప్పటికే రూ. 39 లక్షల నిధులను మంజూరు చేసిందన్నారు. ఇందులో ఆయా ప్రాంతాల్లో రోడ్డు భద్రత బృందం సూచించిన బ్లాక్ స్పాట్స్, బ్లాక్ జోన్‌లను గుర్తించి అక్కడ ఐదు అడుగుల పొడవు, మూడున్నర అడుగుల వెడల్పుతో ఉన్న బోర్డులను ఏర్పాటు చేయిస్తామన్నారు.

- కడప- రేణిగుంట రహదారిలో మూడేళ్లలో జరిగిన ప్రమాదాల వివరాలు...
- 2015లో 137 ప్రమాదాలు జరగ్గా 84 మంది మృత్యువాత పడ్డారు. 191 మంది గాయపడ్డారు. 2016లో 178 ప్రమాదాలు జరిగాయి. వీటిల్లో 99 మంది మృతి చెందగా, 294 మంది గాయపడ్డారు. 2017లో జూలై వరకు 108 ప్రమాదాలు జరిగాయి. వీటిల్లో 36 మంది మరణించారు, 159 మంది గాయపడ్డారని తెలిపారు.
- ఈ ఏడాది జనవరి నుంచి ఈ నెలలో ఇప్పటి వరకు 876 డ్రంకన్ డ్రైవ్ కేసులను నమోదు చేశామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపిన 3300 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. వీరిలో డ్రంకన్ డ్రైవ్‌లో 137 మందికి, లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 9 మందికి కోర్టుల్లో శిక్షలను విధించారన్నారు. డ్రంకన్ డ్రైవ్ కేసుల ద్వారా రూ. 9,45,000లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు లేకుండా నడిపిన వారికి రూ. 8,34,000 జరిమానాగా విధించారన్నారు.

29న జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ ఎంపికలు

కడప స్పోర్ట్స్ : పెండ్లిమర్రి మండల పరిధిలోని నందిమండలం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈనెల 29న జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ బాలుర విభాగం ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో నిర్వహించే ఈ ఎంపికలకు 2002 జనవరి 1 తర్వాత పుట్టిన వారు అర్హులని పేర్కొన్నారు.

ఆ రైల్వే అధికారులు కార్మికులను వేధిస్తున్నారు

కడప రూరల్: కడప రైల్వే స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు అధికారులు పనిగట్టుకొని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ (ఎస్‌సీఆర్ఎంయూ) కార్యకర్తలు, సిబ్బందిని వేధిస్తున్నారని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి జి మధుసూదన్‌రావు ఆరోపించారు. శనివారం వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారులు తమ కార్యకర్తలు, సిబ్బందిపై పక్షపాత ధోరణిని అవలంబిస్తున్నారని పేర్కొన్నారు. అంతేగాక కార్మికులతో గ్రూపులు కట్టి తమ యూనియన్‌కు చెందిన సభ్యులను మానసికంగా హింస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై గడిచిన 23న కడప రైల్వేస్టేషన్‌లో తమ యూనియన్ కార్యకర్తలందరూ కలిసి ఆ ఇద్దరు అధికారుల తీరుపై నిరసన ప్రదర్శన చేపట్టామన్నారు. వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను కోరారు. కార్యక్రమంలో యూనియన్ చైర్మన్ జయపాల్, వైస్ చైర్మన్ ఎం.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జీఎంకు సమస్యల విన్నపాలు

కడప కోటిరెడ్డి సర్కిల్ : వైఎస్ఆర్ జిల్లాలో రైల్వే పరంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రైల్వే బోర్డు సభ్యుడు సురేష్‌యాదవ్ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వినోకుమార్‌ను కోరారు. శనివారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జీఎంను కలిసి ఆయన వినతిపత్రమిచ్చారు. అమరావతికి కడప మీదుగా రైలు నడపాలని, ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా వెంకటాద్రి, నారాయణాద్రి, హరిప్రియ ఎక్స్‌ప్రెస్‌లకు అదనంగా రెండు బోగీలను ఏర్పాటు చేయాలని అందులో విన్నవించారు. అదేవిధంగా హమ్‌సఫర్, షిర్డీ ఎక్స్‌ప్రెస్‌లకు కడపలో నిలిపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా అంశాలను బోర్డు సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని వినోద్‌కుమార్ హామీ ఇచ్చారని సురేష్ తెలిపారు.

డ్రాగా ముగిసిన మ్యాచ్‌లు



తలపడుతున్న కృష్ణా-తూర్పుగోదావరి జట్లు

కడప స్పోర్ట్స్ : కడప నగరంలో నిర్వహిస్తున్న అంతర్ జిల్లాల అండర్-16 క్రికెట్ పోటీల్లో భాగంగా నిర్వహిస్తున్న మూడు మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఈ నెల 23న ప్రారంభమైన మ్యాచ్ 24, 25 తేదీల్లో నిర్వహించాల్సిన మ్యాచ్‌లు వర్షం కారణంగా నిర్వహించకపోవడంతో నాల్గవరోజు శనివారం నిర్వహించారు. వైఎస్ఆర్ఆర్-ఏసీఏ మైదానంలో 55 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో శశనివారం బరిలోకి దిగిన తూర్పుగోదావరి జట్టు 78.3 ఓవర్లలో 123 పరుగులకు ఆలౌట్ అయింది. కృష్ణాజట్టు తొలి ఇన్నింగ్స్‌లో 123 పరుగులు చేసిన విషయం తెలిసిందే. మ్యాచ్ డ్రా కావడంతో రెండు జట్లకు చెరో పాయింట్ లభించాయి.

కేఎస్ఆర్ఎం మైదానంలో..: కేఎస్ఆర్ఎం మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో శనివారం చిత్తూరు జట్టు 30 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 58 పరుగులు చేసింది. విశాఖ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 292 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

కేఓఆర్ఎం మైదానంలో..: కేఓఆర్ఎం మైదానంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో 29 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో బరిలోకి దిగిన నెల్లూరు జట్టు 48 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 116 పరుగులు చేసింది. పశ్చిమగోదావరి జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 181 పరుగులు చేసిన విషయం తెలిసిందే.

బీసీలు చైతన్యవంతులు కావాలి

కడప రూరల్ : అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీ వర్గాలు చైతన్యవంతులు కావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ వందాడి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఐఎంఏ హాలులో వారు విలేకరులతో మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు నిధులు కేటాయించడంతోపాటు వారికి అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత కల్పించాలన్నారు. బీసీ సమస్యలపై ఆదివారం గుంటూరులో జరిగే రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గోవిందు నాగరాజు, లింగమూర్తి, సుబ్బరాయుడు, గంగయ్య యాదవ్, పీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

కలెక్టర్ బాబూరావునాయుడు



ప్రజల ఫిర్యాదులను పరిశీలిస్తున్న కలెక్టర్

కడప సెవెన్‌రోడ్స్ : ఎస్సీ,ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ బాబురావునాయుడు అధికారులను ఆదేశించారు. శనివారం కొత్త కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రత్యేక మీ కోసం'లో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

- తన భూమి వివరాలను హైకోర్టు ఆదేశాల మేరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని ఖాజీపేట మండలం పత్తూరు గ్రామానికి చెందిన బి.సరోజ్‌కుమార్ కోరారు.
- తమ కాలనీలోని 17 మందికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కడప బహుజననగర్‌కు చెందిన శంకర్ కోరారు.
- తన పాస్‌పుస్తకంలో సర్వే నెంబరు నమోదు చేయించాలని పాతకడపకు చెందిన నాగరాజు విన్నవించారు.
- తన ఆధీనంలో ఉన్న భూమిని ఇతరులు వారి పేరుపై నమోదు చేయించుకున్నారని మైదుకూరుకు చెందిన ఎస్ఎం లక్ష్మన్న ఫిర్యాదు చేశారు.
- తన భూమిని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎర్రగుంట్లకు చెందిన ప్రసాద్ కోరారు. స్పెషల్ కలెక్టర్ నాగేశ్వరరావు, డీఆర్వో నరసింహా రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ సరస్వతి, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతం... పవిత్రోత్సవం

తాళ్లపాక, పులివెందులలో విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో శ్రీరంగనాథ స్వామి మూలవిరాట్



పులివెందుల పట్టణ సమీపంలోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో నూలుపూజ పవిత్రోత్సవాలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శ్రీరంగనాథుడు సతీసమేతుడై చంద్రప్రభపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయదారులతో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్‌శర్మ స్వామివారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ప్రతి ఏడాది వినాయక చవితి మరుసటి రోజు నుండి 9రోజుల పాటు శ్రీరంగనాథుని ఆలయంలో నూలుపూజ పవిత్రోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు.

- పులివెందుల టౌన్

చంద్రప్రభపై కొలువుతీరిన శ్రీరంగనాథుడు


తాళ్లపాకలో చెన్నకేశవస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలకు టీటీడీ శ్రీకారం చుట్టింది. ఈనెల 26 నుంచి 28 వరకు ఈ పవిత్రోత్సవాలను నిర్వహించనున్నారు. పవిత్రోత్సవాలలో భాగంగా సోమవారం చుతుష్టార్చన, యాగశాలపూజ, పవిత్రప్రతిష్ట నిర్వహించనున్నారు. ఈ పవిత్రోత్సవాలు ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి యేడాది మూడురోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా టీటీడీ నిర్వహిస్తోంది. - తాళ్లపాక (రాజంపేట)




చెన్నకేశవస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల పూజ



తాళ్లపాకలో పవిత్రోత్సవాలలో భాగంగా శనివారం యాగశాల పూజ చేస్తున్న దృశ్యం



ప్రొద్దుటూరులో ప్రత్యేక అలంకరణలో గణనాథుడు



రైల్వేకోడూరులో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల




కడపలో ప్రత్యేక అలంకరణలో వినాయకుడు





కడప నగరంలో భారీ అగ
వెలిగిస్తున్న కడప మేయర్
సురేష్‌బాబు, ఎమ్మెల్యే అం





పులివెందులలో పూజల్లో పాల్గొన్న ఎంపీ అవినాష్‌రెడ్డి



పత్ర గణపతి


కడప నగరంలోని జాహ్నవి హ్యాపీహవర్స్ ప్లేస్కూల్‌లో చిన్నారులు రూపొందించిన ఎకో దంతుడు ఆకట్టుకున్నాడు. బాదం, మందార. రాగి ఆకులతో చిన్నారులు చేసిన వినాయకుని ఆకృతి అందరినీ ఆలోచింపజేసింది.

- వైవీయూ



మీల్‌మేకర్ గణనాథు

కడప నగరంలోని ఊరగాయల వీధిలో
గణపతిని రూపొందించారు. ప్రత్యేకంగా
వినాయకుడిని జనం ఆసక్తిగా తిలకిస్తున్నారు



...రబత్తి

...జద్‌బాషా

వినాయక చవితి.. ఊరంతా సందడి.. గణనాథుడికి ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా.. భక్తి గీతాలు ఆలపించారు. పిండి వంటలు చేసి నైవేద్యం సమర్పించారు.. కోరిన కోరికలు తీర్చవయ్యా.. అంటూ వేడుకున్నారు. విఘ్నాలు తొలగించి విజయం ప్రసాదించు స్వామి మొక్కుకున్నారు. గణపతి బొప్ప మోరియా.. అంటూ పాటలు పాడారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. - కడప కల్చరల్, ఫొటోలు: బెల్లం రవికుమార్



...డ మహాకాయ

నిమజ్జనం రోజున జాగ్రత్తలు పాటించాలి

- అశ్లీల నృత్యాలు వద్దు
- జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ

కడప అర్బన్ : వినాయక విగ్రహాల మండపాల వద్ద, నిమజ్జనం రోజు ఊరేగింపులో ఎలాంటి అశ్లీల నృత్యాలు నిర్వహించరాదని జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ పేర్కొన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిమజ్జనానికి వెళ్లేటపుడు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మార్గ మధ్యలో ఏవైనా విద్యుత్‌వైర్లుగానీ, ట్రాన్స్‌ఫార్మర్లుగానీ తక్కువ ఎత్తులో ఉన్నట్లయితే తగిన ముందుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జన వాహనంలో పరిమితికి మించి ఎవరినీ అనుమతించరాదన్నారు. ఊరేగింపులో వాడే వాహనాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, వాటి తనిఖీ పూర్తయిన తర్వాతనే ఊరేగింపు ప్రారంభించాలన్నారు. నిమజ్జనం రోజున చిన్న పిల్లలను తీసుకు వెళ్లరాదన్నారు. విగ్రహంపెట్టిన వాహనం నడిపే డ్రైవరు ఎటువంటి పరిస్థితిలో మద్యం సేవించరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.

చవితి వేడుకల్లో ఐక్యతా రాగం

మంచి సాంప్రదాయానికి శ్రీకారం చుడుతున్న జనం

మనుషుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలు కనుమరుగవుతున్నాయన్న ఆందోళన ప్రస్తుతం అందరిలోనూ నెలకొంది. అయితే ఇందులో వాస్తవాలు, అవాస్తవాలు ఎలా ఉన్నా, ప్రస్తుతం జరుగుతున్న వినాయక చవితి వేడుకల్లో మాత్రం ఎక్కడ చూసినా ఐక్యతా భావం కనిపిస్తోంది. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని అన్ని వర్గాల ప్రజలు తమ, తమ ప్రాంతాల్లో స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని కలిసి మెలసి పూజలు నిర్వహిస్తున్నారు. అంతే కాక అన్నదాన కార్యక్రమాల పేరిట మహిళలంతా ఒక చోటికి చేరి వంటలు చేసుకొని సహఫంక్తి భోజనాలు చేస్తున్నారు. ఇదిలావుంటే వంటలు చేయడంలో పురుషులు సైతం భాగస్వామ్యులు అవుతుండటం ప్రత్యేకంగా చెప్పకోవాల్సిన విషయం. ఒకప్పుడు వినాయక చవితి పండుగను ఎవరి ఇళ్ళలో వారే చేసుకునేవారు. ఇప్పుడు అన్ని ప్రాంతాల్లోని ప్రజలు సొంత కుటుంబ సభ్యుల్లా వినాయక చవితి వేడుకను జరుపుకుంటుండటంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం కనిపిస్తోంది.

- రాజంపేట టౌన్



అన్నదానం కోసం కూరగాయలను సిద్ధం చేస్తున్న మహిళలు



వంట చేసే పనిలో నిమగ్నమైన పురుషులు



అన్నం వడ్డిస్తున్న యువకులు



రాయచోటిలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



కమలాపురంలో నిమజ్జనం సందర్భంగా యువత కేరింత



...ండు

...మీల్‌మేకర్‌తో

...ా ఉన్న ఈ

... - కడప కల్చరల్

ఘనంగా కల్యాణం

కడపలోని బెల్లమండివీధిలోని వినాయకస్వామి ఆలయం వద్ద శనివారం గణనాథుడి కల్యాణం ఘనంగా జరిగింది. పురోహితుల ఆధ్వర్యంలో భక్తులు రెండు భాగాలుగా విడిపోయి సిద్ది, బుద్ధి అమ్మవార్ల పక్షాన ఒక బృందం, స్వామి పక్షాన మరొక బృందం కల్యాణ క్రతువును నిర్వహించారు.

- కడప కల్చరల్



స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకుడు



హరికథా గానం

జిల్లాలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పలుచోట్ల విగ్రహ వేదికల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏడు రోడ్ల కూడలిలో హరికథ గానం ఆకట్టుకుంది.

- కడప కల్చరల్

Education

■ శ్రీనివాస ITI ప్రొద్దుటూరు, ఎలక్ట్రీషియన్,సివిల్,సీట్లు, స్కాలర్‌షిప్‌కు అర్హులైన వారికి ఉచిత శిక్షణ, అడ్మిషన్లు చివరి తేది :29-8-2017.సంప్ర: 9490633112 [C-884789]

■ శ్రీ సర్వోదయ ITI పొద్దుటూరులో SC, ST, BC మైనార్టీలకు ఫిట్టర్, సివిల్, మోటార్ మెకానిక్ కోర్సులు ఉచితం, ఇతరులకు ఫీజ్, పాసైన వెంటనే ఉద్యోగావకాశం. 9440202888 [NA-7186]

TRAINING

■ DDU-GKY ద్వారా కడప జిల్లాలోని గ్రామీణ నిరుద్యోగ యువతి/యువకులకు ఫార్మసీ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ కల్పించబడును. శిక్షణ సమయంలో ఉచిత హాస్టల్, భోజన సదుపాయం కలదు. సంప్ర: Dwaith Info Tech Pvt, Ltd,శ్రీ సరస్వతి విద్యానిలయం, 7/609-9, శంకరపురం, కడప, 8500090321, 7330613155. [C-161]

Real Estate

HOUSE FOR SALE

■ కడప ప్రకాష్ నగర్‌లోని హౌసింగ్ బోర్డు కాలని లోని డీసెంట్ లోకాలిటిలో 266 చ॥గజాలలోని 59 Migh ఇల్లు అమ్మబడును డైరెక్టుగా సంప్రదించండి. 9030718 317, 9493841391 [C-884537]

■ కడప గాంధీబొమ్మ, పులిబొమ్మ సెంటర్, చిన్న చౌక్, బెల్లంమండి ప్రదేశాలలో ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకమునకు కలవు. ✆ 94414191 81, 80087 31151 [B-1307]

FLAT FOR SALE

■ 950 sft 2 BHK 5th floor west facing at Built up circle @ 2,300/- per sft with Lift/Car parking/Generator & wood work. Ph : 75693 97533, 78424 73219. [V- 1455]

HOUSE FOR SALE

■ తిరుపతి IIT,IISER, హైవీకి ఆనుకొని పూర్తిగా అభివృద్ధి పరచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. 98480 24768. [T-4080]

LAND FOR SALE

■ కడప మద్రాసు రోడ్డు పద్మశాలి కల్యాణ మంటపము ఎదురుగా రాయల్ గార్డెన్ నందు గల 8.3 సెంట్లు గల ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర: 9441683166, 9440569470 [C-617223]

■ రైల్వే కోడూరుM.G.రోడ్డులో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహందగ్గర(S.L.R.స్టూడియోప్రక్కన)డో.నెం. 9/435 గల చెప్పుల షాపు రూం&వెనుక గల ఖాళీ జాగాఅమ్మబడును.9989869877,9701573816. [T-74]

Services



BUSINESS SERVICE



■ మీకు మరియు మీ కుటుంబ సభ్యుల జీవితాన్ని ఆరోగ్యంగా మరియు ఐశ్వర్యంగా మార్చుకొనే అద్భుతమైన వ్యాపార అవకాశం. DEMO తేది : 27.08.2017. బాబు : 9949915837. [C-860677]

పుట్టగొడుగుల పెంపకం మష్రూమ్ డీలర్‌షిప్

■ పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఇంటిలో గంట పనిచేస్తూ అధిక ఆదాయం. శిక్షణ ఇచ్చి పుట్టగొడుగులు మేమే కొంటాం మష్రూమ్ విత్తనాలు(స్పాన్) లభించును. నోట్ : పంక్షన్లకు, మష్రూమ్ సప్లెయ్ చేయబడును.మష్రూమ్స్ అమ్ముటకు డీలర్స్ కావలెను.సంప్ర: 9966158007 [C-617201]

కొవ్వొత్తుల తయారి

■ శ్రీనివాస క్యాండిల్స్, మార్కాపురం కొవ్వొత్తుల తయారి కోసం అవసరమైన అచ్చు, మైనం మేమే అమ్ముతాం తయారైన క్యాండిల్స్ మేమే కొంటాం సంప్ర॥ ✆ 76609 89825 [O-592896]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44327 & 91339 39828. [R-173]

■ చాక్‌పీస్‌లు తయారుచేయు పరిశ్రమ నెలకొల్పడం ద్వారా నెలకు అధిక ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. అచ్చులు, ముడిసరుకులు మా వద్ద లభించును. ✆ 7799224518, 9071507522. [B-884225]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-618886]

■ Data Entry New Projects Available with Good Payout for Long Term Contract Office Setup Mandatory with 5-Min Systems. Ph: 9121775981. [HA-4269]

ASTROLOGY

■ మీఇల్లు చూసి అంతాకొలిచి వాస్తుమార్పులు చెప్పబడును.కొత్త ఇంటిప్లానులు100% గ్యారంటితో ఇవ్వబడును. వాస్తు ప్రకారం నిర్మించుకున్నట్లే అయితే గొప్ప అదృష్టం పొందగలరు. వాస్తుశాస్త్ర నిపుణులు ఎం. మున్నెయ్య. Ph: 96409 64570 [G-609525]

HEALTH CARE



RHEUMATOLOGY



■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank,జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-5599]

NEURO




■ డా॥ M.సుధాకర్‌రావు M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, 0877-2250600, 9949916060. [T-4088]

జాయింట్ రీప్లేస్‌మెంట్

■ డా॥ వి.సునందకుమార్ రెడ్డి M.S.Ortho గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము కల ఉద్యోగస్థులకు పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ కీళ్ళ మార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు నారాయణాద్రి హాస్పటల్ నందు ఉచితంగా చేయబడును. ఫోన్ : 7799810108. [P-2578]



GASTROENTEROLOGIST



■ డా॥S.అన్వర్‌బాషా MBBS; DNB (Gen Surg) ఎండోస్కోపిస్ట్, ల్యాపరోస్కోపిక్ & జనరల్ సర్జన్, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ(Ex.SVIMS) ల్యాపరోస్కోపి ద్వారా అపెండిక్స్, గాల్‌బ్లాడర్ స్టోన్స్,గర్భసంచిఆపరేషన్లు.వీడియో-ఎండోస్కోపి ద్వారా అల్సర్,అసిడిటి,గ్యాస్ట్రబుల్, అజీర్ణ ము,గుండెల్లోమంట,తగ్గని కడుపునొప్పులకు పరీక్షలు/చికిత్స.హెర్నియా,థైరాయిడ్, రొమ్ముట్యూమర్లు,క్యాన్సర్,ఫైల్స్,ఫిస్టులా,ఫిజర్స్, హైడ్రోసిల్‌కుఆపరేషన్లు.జాండిస్,లివర్‌జబ్బులు,డయాబెటిక్ ఫుట్‌కేర్. M.M.Hospital, D.No. 18-1-92/B,యశోదానగర్,Opp.ఆంధ్రాబ్యాంక్, K.T.రోడ్డు,తిరుపతి,2255226, 8500051279. [T-863282]

EYE CARE CENTRE

■ డా॥ ప్రీతిమొహంతి, Ex. Chief Surgeon, Vasan in TPT శుక్లం ఆపరేషన్ అనుభవజ్ఞులు. రైల్వే కోడూరు, డా॥ అయూబ్‌ఖాన్ హాస్పిటల్ ప్రతి నెల 1వ & 3వ ఆదివారం. ✆ 0877-2282286, 9393458357 [T-4743]

Wanted

■ ప్రముఖ చిన్నపిల్లల హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన నర్సులు, మేనేజర్‌లు కావలెను. సంప్ర: 9866402393, 8501014002. [C-860762]

■ సాయిశ్రీ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ నందు పనిచేయుటకు ల్యాబ్ టెక్నిషియన్, G.N.M (B.Sc నర్సింగ్) డ్యూటి డాక్టర్స్ అనుభవం గల వారు కావలెను. ప్రొద్దుటూరు. 9494641010. [C-617075]

■ కడప టౌన్: యన్.జి.ఓ కాలని మసీదు షాజాది కంప్యూటర్ సెంటరులో పచేయుటకుM.S.Office, C, C++, JAVA, ORACLE, TALLY, ERP9 అనుభవం కలిగిన B.Sc/ B.Tech,IT. అర్హత కలిగిన Male టీచర్ కావలెను.9866464297,9959097594 [C-617159]

■ కడప నాగరాజు పేట షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్ బాయ్స్ కావలెను.కడప టౌన్ వారికిప్రాముఖ్యత .సంప్ర: 9440651666, 8880003414 [C-617162]

■ ప్రముఖ కంపెనీ లో మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. చదువు అనుభవంతో సంబంధంలేదు.సంప్ర: 9885875837, 918232 6992 [C-860679]

■ ప్రముఖ ట్రాక్టర్ కంపెనిలో కడప మరియు రాజంపేట షోరూంలో పనిచేయుటకు ఆఫిసు బాయ్స్.పులివెందుల,తొండూరు,లింగాల, బి.కోడూరు,బి.మఠం,రాజంపేట రైల్వేకోడూరు,పుల్లంపేట, మండలాలలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను.సంప్ర:9963476179 [C-617163]

■ Walk in interview Required Marketing Executives to kdp dist for SHIVAGANGA PVC PIPES ,IDA, Kadapa .Qua:MBA (or) Any Degree.Sal: 12,000+T.A+DA. #9553122243 /44 [C-860676]

■ కడప టౌన్ ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు వంట మనుషులు M/F ఆయాలు,మరియు ఇంట్లో పనిచేయుటకు పని మనిషి కావలెను. సంప్ర: 8500090321,8367400585 [C-161]

■ కడప షాపింగ్ మాల్ లో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. జీతం: 7500.ఇంటర్,10thహాస్టల్ లో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్ కావలెను. 6000+భోజన వసతి. కలదు.సంప్ర: 7702936190,9885698190 [C-617161]

■ ఇంట్లో పనిచేయుటకు పనిమనుషులు కావలెను. భోజనం మరియు వసతి కల్పించబడును.సంప్ర: 9493719493 [C-162]

■ కడప 7 రోడ్స్ వద్ద జనరల్ ఆర్థోగైనిక్ డెంటల్ ఓ.పి లు ఉన్న హాస్పిటల్ నందు ఇన్వెస్టర్స్ కావలెను.సంప్ర: 9951080 594 [C-617241]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు రాజంపేట, రాయచోటి, మైదుకూరులలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-585]

■ A well reputed educational group require exp.mktg executives for promotion of educational services in Rayalaseema Districts. Contact: 8008882480, 8008155508 (between 10am to 5pm). email: careershyd.edu@gmail.com [HA-19219]

■ ప్రముఖ స్వచ్ఛంద సంస్థ నందు పని చేయుటకు మీ సొంత నియోజకవర్గాలలో కో-ఆర్డినేటర్/ జిల్లా ఇన్‌చార్జ్ కావలెను. NGOSలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. 9491603480, 9493688178 [G-550597]

■ ఉపాధి అవకాశాలు : 10th, Inter, డిగ్రీ, ITI డిప్లొమా, ఒకేషనల్ చదివిన 30 సం॥లోపు వారు కావలెను. స్త్రీ/పు లకు ఉద్యోగ అవకాశాలు. ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 7032864740. [M-855894]

■ హైదరాబాద్‌లోని ప్రేరణ ఓల్డేజ్‌హోం నందు నర్సులు,అయాలు,అటెండర్లు కావలెను.వయస్సు: 20-45 సం॥, వసతి+ భోజనం + నెలకు 9 వేల పైన. 9848432559/7658930880 [H-693261]



■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ HYD 5Star Hotelsలో ఫిలింయాక్టర్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్, హె॥కా॥. వ॥ 18- 30 రూం +మీల్స్‌ఫ్రీ,జీ:12-14,500.సాత్విక(ఎ)ప్రైజెస్,రె॥మె॥ బజార్,సి॥బాద్ .8187842675/7702136573 [H-691553]

■ నెల్లూరు, నాయుడుపేటలోగల Spare parts ఫ్యాక్టరీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ వెంటనే కావలెను. అర్హత: 10, వయస్సు: 20-45, 8 గంటలు డ్యూటీ, జీతం: 8-10 వేలు. రూము + భోజనం ఫ్రీ. సెల్: 97050 94215. [L-598196]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చెప్పిందే మెను.. పెట్టిందే తిను..!

అధర్మాసుపత్రి 4

ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో చెప్పిందే మెను.. పెట్టిందే తిను అన్నట్లు నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు... చాలీచాలని అన్నం, పారాడే పప్పు, నీళ్లను తలపిస్తున్న పాలు, మజ్జిగను వడ్డిస్తున్నారు... ఆస్పత్రిలోని ఇన్‌పేషెంట్ల కోసం ప్రభుత్వం డైట్ మెనును ప్రవేశపెట్టింది... వార్డుల్లోని సాధారణ రోగులతోపాటు బాలింతలు, క్షయవ్యాధిగ్రస్తులకు వేర్వేరు మెను చార్ట్‌ను నిర్ణయించారు. అయినా వీరికి దీని ప్రకారం అమలు కావడం లేదు... అరకొరగానే అందిస్తున్నారు... నాణ్యత అంతంత మాత్రమే.. దీంతో రోగులు అర్ధాకలితో అలమటిస్తున్నారు.



ప్లేట్లో పెట్టిన కొంచెం అన్నం, తాళింపు



చిన్న సైజులో ఉన్న ఇడ్లీలు

- **ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఇంతే..**
- **అమలు కాని డైట్ మెను**
- **చాలీచాలని అన్నంతో రోగుల అవస్థలు**
- **పలుచని మజ్జిగ.. పారాడే పప్పు**

ప్రొద్దుటూరు క్రైం :

ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రికి దూర ప్రాంతాల నుంచి వైద్యం కోసం వస్తుంటారు. ప్రసవం కోసం ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు నియోజకవర్గాల నుంచే కాక చుట్టుపక్కల ప్రాంతాల నుంచి గర్భిణులు వస్తారు. వీరికి అందించే భోజనం పట్ల అధికారులు శ్రద్ధ తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. పర్యవేక్షణ లోపంతో ఆహార పదార్థాల తయారీలో నాణ్యత లోపించినట్లు కనిపిస్తోంది. జిల్లా ఆస్పత్రిలోని లేబర్ వార్డు, పోస్ట్‌ఆపరేటివ్, సాధారణ వార్డులు, క్షయ వార్డుల్లో రోజూ ఆస్పత్రిలో సుమారు 150 మంది, నెలకు 4300 మంది దాకా పౌష్టికాహారాన్ని తీసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం సాధారణ రోగులకు ఉదయం 3 ఇడ్లి, 150 ఎంఎల్ పాలు, బాలింతలకు మాత్రం నాలుగు ఇడ్లి, 200 ఎంఎల్ పాలు ఇవ్వాలి. మధ్యాహ్నం 450 గ్రాముల అన్నం, సాంబారు, తాలింపు, గుడ్డు, అరటిపండు, మజ్జిగ, బాలింతలకు 2 అరటిపండ్లు ఇవ్వాల్సి ఉంది. అలాగే సాయంత్రం అన్నంతోపాటు బాలింతలకు రెండు చెనక్కాయ ముద్దలు ఇవ్వాలి. సాధారణ వార్డులకు టిఫిన్, రెండు పూటల సరఫరా చేసే భోజనానికి రూ. 40, క్షయవ్యాధిగ్రస్తులకు రూ.56, బాలింతల కోసం రూ.100ను ప్రభుత్వం చెల్లిస్తోంది.

పౌష్టికాహారం ఎక్కడ..

జబ్బు చేసిన వాళ్లకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో డైట్‌ను ఏర్పాటు చేశారు. అయితే జిల్లా అస్పత్రిలో అందించే ఆహారంలో నాణ్యత లోపించింది. భోజనం 450 గ్రాముల మేర ఇవ్వాల్సి ఉండగా, 300 గ్రాములు కూడా ఇవ్వడం లేదని రోగులు చెబుతున్నారు. మజ్జిగలో నీళ్లు కలిపారో, నీళ్లలో మజ్జిగ కలిపారో తెలియడం లేదని, పాలైతే నీళ్లను తలపిస్తున్నాయని వారు అంటున్నారు. ఉదయం ఇచ్చే ఇడ్లీలు రెండు రూపాయల బిల్లల మాదిరిగా చిన్న సైజులో ఉన్నాయని, కూరల్లేని నీళ్ల సాంబారు పోస్తున్నారని వాపోతున్నారు. బాలింతలకు సరఫరా చేసే పప్పు సాంబారు మాదిరిగా ఉందని పేర్కొంటున్నారు. వీరికి నాణ్యమైన 120 గ్రాముల చెనక్కాయల ఉంటలు ఇవ్వాల్సి ఉండగా, ఎప్పుడో ఒక సారి ఇస్తారని బాలింతలు చెబుతున్నారు. రోజు పచ్చి అరటి పండ్లు ఇస్తుండటంతో వాటిని తీసుకోవడం లేదని పలువురు రోగులు చెబుతున్నారు. ఆహార పదార్థాలు సరిగా ఉండవనే కారణంతోనే చాలా మంది డైట్‌ను నిరాకరిస్తున్నారు. ఆస్పత్రి కాంపౌండులో ఉన్న క్యాంటీన్‌లో తెచ్చుకుంటున్నామని పలువురు బాలింతల బంధువులు చెబుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఏది?

డైట్ మెనును సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వం డైటీషియన్‌ను నియమించింది. ఆయనతోపాటు ఆస్పత్రి అధికారులు కూడా రోజూ పర్యవేక్షించాలి. ఆహార పదార్థాలు తయారు కాగానే డైటీషియన్ పరిశీలించిన తర్వాతే వార్డులకు తీసుకొని వెళ్లాలి. అయితే అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా డైట్ సరిగా అమలు కావడం లేదనే విమర్శలు వస్తున్నాయి. డైట్ అటెండెన్స్ చార్ట్‌ను నమోదు చేయడంలో అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చార్ట్‌లో ఉన్న సంఖ్యకు, వార్డుల్లో ఉన్న ఇన్‌పేషెంట్ల సంఖ్య మధ్య చాలా వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తోంది. చెయ్యి తడపందే అధికారులు కాంట్రాక్టర్‌కు బిల్లులు చేయడం లేదని ఆస్పత్రిలోని పలువురు సిబ్బందే చర్చించుకుంటున్నారు.

అన్నం పెట్టేటప్పుడు రోజూ వాగ్వాదమే



అన్నం పెట్టేటప్పుడు రోజు వాగ్వాదమే జరుగుతుంది. అన్నం గిన్నెతో కొలిచి కొంచెమే పెడతారు. ఇంకొంచెం పెట్టమని అడిగితే ఇంకా ఎక్కువే పెట్టామని విసిగించుకుంటున్నారు. అన్నం పెట్టమని చెబితే బయటకు వెళ్లి తింటాం కదా. ఎందుకు అర్ధాకలితో మమ్మల్ని చంపుతారు.

- ఏసన్న, ఎర్రగుంట్ల

గుడ్డు ఇస్తే అరటి పండు ఇవ్వరు



మధ్యాహ్న సమయంలో గుడ్డుతోపాటు అరటి పండు కూడా ఇవ్వాలని మెనులో ఉంది. అయితే గుడ్డు ఇస్తే అరటి పండు ఇవ్వరు, అరటి పండు ఇస్తే గుడ్డు ఇవ్వరు. ఎందుకు ఇలా ఇస్తున్నారని అడిగితే సరైన సమాధానం చెప్పడం లేదు. అధికారులు చర్యలు తీసుకోవాలి.

- కార్తీక్, పేరుసోముల, సంజామల మండలం, కర్నూలు జిల్లా

కేశాపురంలో బండలాగుడు పోటీలు



బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు టౌన్ (కేశాపురం): మండల పరిధిలోని కేశాపురంలో వినాయక చవితి సందర్భంగా చిన్న బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పాల్గొని పోటీలు ప్రారంభించారు. ఇందులో 5 జతల ఎద్దులు పాల్గొన్నాయి. కేశాపురం గ్రామానికి చెందిన ఎద్దు మొదటి బహుమతి రూ.15116లను గొలుపొందాయి. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, బొంతపల్లె సుబ్బారెడ్డి, గోశెట్టి లక్షుమయ్యతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

అలంఖాన్‌పల్లె ఎద్దులకు ఆరోస్థానం

ప్రత్తిపాడు(గుంటూరు): గుంటూరు జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీల్లో కడప మండలం అలంఖాన్‌పల్లెకు చెందిన ఎద్దులు ఆరో స్థానాన్ని సాధించాయి. ప్రత్తిపాడులో శుక్రవారం ఒంగోలు జాతి గిత్తల (రెండు పళ్ల విభాగంలో) బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఇందులో అలంఖాన్‌పల్లెకు చెందిన రెడ్డిచెర్ల వెంకటరామిరెడ్డి ఎద్దులు సత్తా చాటాయి.

జర్నలిస్టుల ఆందోళన



తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న పాత్రికేయులు

వల్లూరు: సమాజానికి, ప్రభుత్వానికి వారధులుగా నిలుస్తున్న పత్రికా విలేకరులపై దాడి చేయడం హేయమైన చర్య అని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) రాష్ట్ర నాయకుడు, పాత్రికేయ రాష్ట్ర వేతన కమిటీ సభ్యుడు రాజారెడ్డి, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షుడు శ్రీనాథరెడ్డి అన్నారు. చెన్నూరు మండల సాక్షి విలేకరి సోమా పాలకొండ్రాయుడు, ఈనాడు విలేకరి మల్లికార్జునపై శుక్రవారం రాత్రి జరిగిన దాడికి నిరసనగా కడప– కర్నూలు జాతీయ రహదారిపై చెన్నూరు వద్ద శనివారం విలేకరులు ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జాప్ సభ్యులు కృష్ణయ్య, మండల విలేకరుల అధ్యక్షుడు చీర్ల చెన్నయ్య, చెన్న కృష్ణారెడ్డి, పత్రికా విలేకరులు వెంకటేష్, మాధవ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, కొండారెడ్డి, రంగయ్య, శివ కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ గృహం.. రియల్ వ్యాపారం

- **కమిషనర్‌తో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి**

ప్రొద్దుటూరు టౌన్ : ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ శేషన్నను ఆయన కలిసి మాట్లాడారు. స్థానికంగా ప్రభుత్వం తరఫున నిర్వహించే హౌసింగ్ ఫర్ ఆల్ స్కీం గృహ నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి తాము హాజరు కావడం లేదని తెలిపారు. ఆ స్కీంకు వ్యతిరేకంగా ఉద్యమం చేపడుతామని అన్నారు. పేదలు చెమటోడ్చి సంపాదించిన డబ్బుతో ప్రభుత్వం ఇలా చేయడం దారుణమన్నారు. వారిని మరింత అప్పుల పాలు చేస్తోందని, ఈ విషయంపై పునరాలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పది మున్సిపల్ వార్డుల్లో చేనేతలు ఉన్నారని, వారికి అపార్ట్‌మెంట్ రూపంలో నిర్మించే ఇళ్లు పనికి రావని తెలిపారు. గుంత మగ్గం ఎక్కడ పెట్టుకోవాలని ప్రశ్నించారు. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని ప్రభుత్వం చేసే తప్పుడు పనిని ప్రశ్నిస్తున్నామని వివరించారు. తాము మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించ తలపెట్టామని, అయితే శాంతి భద్రతల సమస్య ఏర్పడుతుందని పోలీసు అధికారులు మర్యాద పూర్వకంగా చెప్పడంతో.. దాని కంటే ప్రజలకు మేలు జరగడమే ముఖ్యం కాబట్టి విరమించామని పేర్కొన్నారు.

ఆమరణ దీక్షకు వెనుకాడం

ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. అలా చేయకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేసేందుకు వెనుకాడమని తెలిపారు. 4 వేల మంది లబ్ధిదారులతో త్వరలో మున్సిపల్ కార్యాలయం ముందు 48 గంటల దీక్ష చేపడుతామని, వార్డుల్లో ప్రజలతో ర్యాలీలు, ఆందోళనలు చేస్తామని చెప్పారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో కూడా ప్రస్తావిస్తామని తెలిపారు. ముక్కాల్ సెంటు స్థలంలో నాలుగు అంతస్తులుగా నిర్మించి ఇచ్చే గృహాల్లో చిరు వ్యాపారులు ఎలా ఉంటారని ప్రశ్నించారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం బ్యాంకుల నుంచి రుణం ఇప్పించి.. 30 ఏళ్లు బ్యాంకుకు ఆ ఇంటిని తనఖా పెట్టిస్తోందని అన్నారు. డబ్బు కట్టకపోతే బ్యాంకులు ఇంటికి తాళాలు వేసి ప్రజలను రోడ్ల పాలు చేస్తే బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రాన్ని ఎమ్మెల్యేతోపాటు వైఎస్సార్‌సీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు రాచమల్లు రమాదేవి, పాతకోట కృష్ణవేణి, యామిని, గోనా సరస్వతి, పోసా వరలక్ష్మి, రాగుల శాంతి, టప్పా గైబుసాహెబ్, శివకుమార్ యాదవ్, పోసా భాస్కర్, బంగారురెడ్డి తదితరులు ఇచ్చారు.



మున్సిపల్ కమిషనర్ శేషన్నకు వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఫ్లోర్‌లీడర్, కౌన్సిలర్లు

విలేకరులపై దాడి

వల్లూరు : ఇద్దరు విలేకరులపై శుక్రవారం రాత్రి కొందరు వ్యక్తులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన చెన్నూరులో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నూరు మండల సాక్షి విలేకరి సోమా పాలకొండ్రాయుడు, ఈనాడు విలేకరి ఇట్టెం మల్లికార్జున, విశాలాంధ్ర విలేకరి సుబ్బారెడ్డి గ్రామంలోని థియేటరుకు వెళ్లి సినిమా చూసి గృహాలకు వస్తున్నారు. మార్గంమధ్యలో వున్న బ్రాహ్మణ వీధిలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా కొందరు విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆర్కెస్ట్రాతో నృత్యాలు చేస్తుండగా.. కొద్దిసేపు వీక్షించి వారి గృహాలకు చేరుకున్నారు. కొద్దిసేపటికి కొందరు యువకులు కొక్కరాయపల్లెలోని ఈనాడు విలేకరి మల్లికార్జున ఇంటి వద్దకు వచ్చారు. శ్రీకాంత్‌రెడ్డి, యోగీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మరికొందరు కలిసి అతనిపై దాడి చేశారు. వినాయకుని విగ్రహం వద్ద మేం డ్యాన్స్ ప్రోగ్రాం జరుపుకొంటుంటే.. మీరు పోలీసులకు చెప్పడంతో దాన్ని నిలిపివేశారని ఆవేశంగా మీద పడి కొట్టారు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. తల, కన్ను వద్ద బలమైన గాయాలయ్యాయి. అనంతరం అక్కడి నుంచి చెన్నూరు సరస్వతి నగర్‌లోని సాక్షి విలేకరి పాలకొండ్రాయుడు ఇంటి వద్దకు చేరుకున్నారు. శివారెడ్డి, సాగర్, అమర్ ఆధ్వర్యంలో మరికొందరు కలిసి కర్రలతో దాడి చేశారు. అడ్డు వచ్చిన మహిళలపై సైతం దాడి చేయడానికి ప్రయత్నించి బలవంతంగా పక్కకు తోసేశారు. ఈ ఘటనలో పాలకొండ్రాయుడుకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు చ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, వీరిని రిమ్స్‌కు తరలించారు.

విమర్శలకు తావిస్తున్న చెన్నూరు పోలీసుల చర్యలు

ఈ సంఘటనకు సంబంధించి చెన్నూరు పోలీసుల చర్యలు తీవ్ర విమర్శలకు తావిస్తున్నాయి. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో అభ్యంతరకర నృత్యాలు వుంటే పోలీసులు వాటిని నిలిపివేయడం మంచి చర్యే అయినప్పటికీ.. వాటిని నిలిపివేసిన పద్ధతే తీవ్ర విమర్శలకు తావిస్తోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. డ్యాన్స్ ప్రోగ్రాంను ఆపాలనే ఉద్దేశంతో స్వయంగా అక్కడికి వెళ్లిన పోలీసులు.. విలేకరులు చెప్పడంతోనే ఆపుతున్నట్లు సృష్టించడం వారి అసమర్థతను చాటుతోందని విమర్శలు వస్తున్నాయి. నిజానికి ఏ విలేకరి కూడా పోలీసులకు ఫిర్యాదు చేయనప్పటికీ.. చెన్నూరు పోలీసులు పరోక్షంగా వారిపై దాడులు చేసేలా ప్రేరేపించేలా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

దాడులకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

చెన్నూరు: దాడులకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కడప డీఎస్పీ మాసుంబాషా అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. దాడికి పాల్పడిన వారిలో కొంత మందిని అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. మరి కొంత మందిని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేశామన్నారు. సమావేశంలో అర్బన్ సీఐ దారెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఐ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

మండీల బజారులో గణనాథుడు



సకల విఘ్నాలకు అధిపతి అయిన గణనాథుడు కొలువుదీరాడు. పచ్చని పందిళ్లలో.. భారీ సెట్టింగులలో ప్రత్యేక పూజలందుకుంటున్నాడు. శుక్రవారం వినాయక చవితిని నగర ప్రజలు ఘనంగా నిర్వహించారు. దాదాపు మూడు వేలకు పైగా పందిళ్ల లో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శనివారం రోజూ పూజలు కొనసాగాయి. మూడవరోజు ఆదివారం వీటిలో 75 శాతం విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు.



పోలీసులేన్‌లో గణపతిని దర్శించుకుంటున్న జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీనివాసులురెడ్డి దంపతులు

జై జై గణేశా..



విజయదుర్గా కాలనీలో వినాయకుడికి ప్రత్యేక పూజలు

కడప కల్చరల్ :

కడప నగరం చిన్నచౌకు ఆంజనేయస్వామి ఆలయం వద్ద, జయనగర్ కాలనీలోనూ భారీ రాజమహల్‌ను పోలిన సెట్టింగులు వేసి అందులో నగరంలోనే ఎత్తయిన విగ్రహాలను ఏర్పాటు చేశారు. వీటిని చూసేందుకు సాయంత్రాలు జనం పోటెత్తుతున్నారు. చవితిరోజున తెల్లవారుజామున పెద్దగా వర్షం కురవడంతో పందిళ్ల వద్ద జనం పలుచగా కనిపించారు.

- స్థానిక ఊరగాయల వీధిలో మీల్ మేకర్లతో రూపొందించిన శయన గణపతి (అనంత పద్మనాభస్వామి) భారీ విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. స్వామి చుట్టూ ఫేక్ నోట్లతో ఏర్పాటు చేసిన అలంకారం వినూత్నంగా కనిపించింది.
- శ్రీ విజయదుర్గాదేవి కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద పూజోత్సవాలను నిర్వహించారు. స్థానికులను సాంప్రదాయబద్ధంగా ఉభయదారులుగా పూజలకు ఆహ్వానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.
- బీకేఎం వీధిలో ఆర్యవైశ్య యువత ఆధ్వర్యంలో ఉంచిన భారీ విగ్రహం నగర వాసులను విశేషంగా ఆకట్టుకుంది. నగరంలో ఇంకా ఏడురోడ్ల కూడ లి, శంకరాపురం, జయనగర్ కాలనీ, ఎన్జీఓ కాలనీ, ఐటీఐ సర్కిల్, ఎర్రముక్కపల్లె, అల్మాస్‌పేట తదితర వీధుల్లో పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసిన వినాయకస్వాముల వద్ద పూజలు నిర్వహిస్తున్నారు. పిల్లలు, పెద్దలు ఆ విగ్రహాల వద్ద ఫొటోలు, సెల్ఫీలు తీసుకున్నారు.

గణనాథుని సన్నిధిలో ఎమ్మెల్యే,మేయర్

కడప కార్పొరేషన్ : వినాయక చవితి సందర్భంగా స్థానిక 4వ డివిజన్ చిన్నచౌకు కూడలిలో నిర్వహించిన 28వ వార్షికోత్సవంలో మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే అంజద్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వినాయకునికి పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. కమిటీ సభ్యులు మహేష్, ప్రసాద్, రాజా, బాబు, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. అలాగే నాగరాజుపేటలో ఆ డివిజన్ వైఎస్‌ఆర్‌సీపీ ఇన్‌చార్జి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల్లో వేడుకల్లో, పాతకడపలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద 1వ డివిజన్ కార్పొరేటర్ చైతన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు పాకా సురేష్‌కుమార్, జరుగు వెంకట రమణారెడ్డి (నాని), ఓబులేసు పాల్గొన్నారు.

బచ్చుంపల్లె చెరువులోనే నిమజ్జనాలు

కడప అర్బన్ : వినాయక విగ్రహాల నిమజ్జనం దేవునికడప చెరువులో కాదని, బచ్చుంపల్లె చెరువులో చేయాలని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులకు కడప డీఎస్పీ షేక్ మాసుంబాషా ఒక ప్రకటనలో తెలిపారు. దేవునికడప చెరువులో సరిగా నీళ్లు లేనందున ఈ చెరువును ఎంపిక చేశామని ఆయన తెలిపారు. నిమజ్జన కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలందరూ ఉత్సవ విగ్రహాలను సంధ్య సర్కిల్, ఐటీఐ సర్కిల్, బిల్టప్ సర్కిల్, వినాయక నగర్, ఆలంఖాన్‌పల్లె, ఇర్కాన్ జంక్షన్ నుంచి రాజంపేట బైపాస్‌రోడ్డు మీదుగా బచ్చుంపల్లె చెరువుకు తీసుకెళ్లి నిమజ్జనం చేయాలన్నారు.

విగ్రహాలు తరలించాల్సిన రూట్ల వివరాలు..

- రైల్వేస్టేషన్ పరిసరాల వారు ఎర్రముక్కపల్లె, సంధ్య సర్కిల్, బిల్టప్, వినాయకనగర్, ఆలంఖాన్‌పల్లె, ఇర్కాన్ జంక్షన్, రాజంపేట బైపాస్‌రోడ్డు మీదుగా బచ్చుంపల్లె చెరువుకు చేరాలి
- ప్రకాశ్ నగర్ నుంచి ఆర్టీసీ బస్టాండు, వై జంక్షన్, పాత బైపాస్, సుశాంత్‌మోటల్స్, వైఎస్సార్ సర్కిల్, బీడి కాలనీ, చలమారెడ్డిపల్లె మీదుగా బచ్చుంపల్లె చెరువుకు చేరుకోవాలి.
- మాచుపల్లె బస్టాండు నుంచి మాసాపేట, అమీర్ థియేటర్, దేవునికడప, పాతకడప, బైపాస్‌రోడ్డు మీదుగా బచ్చుంపల్లె చెరువుకు చేరాలి.
- కడప వన్‌టౌన్, రెండవ గాంధీబొమ్మ, మోచంపేట, బిల్టప్, వినాయకనగర్, ఆలంఖాన్‌పల్లె, ఇర్కాన్ జంక్షన్, రాజంపేట బైపాస్‌రోడ్డు మీదుగా బచ్చుంపల్లె చెరువుకు చేరుకోవాలి.
- అగాడి, అల్మాస్‌పేట, వినాయకనగర్, ఆలంఖాన్‌పల్లె, ఇర్కాన్ జంక్షన్, రాజంపేట బైపాస్ రోడ్డు మీదుగా బచ్చుంపల్లె చెరువుకు చేరుకోవాలి.
- అత్యవసర పరిస్థితుల్లో నిర్వాహకులు కడప డీఎస్పీ 94407 96904, వన్‌టౌన్ సీఐ 94407 96905, చిన్నచౌకు సీఐ 94407 96911, కడప అర్బన్ సీఐ 94407 96990, రిమ్స్ సీఐ 94409 01823, కడప తాలూకా ఎస్ఐ 94407 96907 ఫోన్‌చేసిగానీ, వాట్సాప్ ద్వారా గానీ సమాచారం పంపాలని తెలిపారు.



పాత కడపలో అన్నదానం చేస్తున్న మేయర్, ఎమ్మెల్యేలు



చిన్నచౌకు కూడలిలో వినాయకుని విగ్రహం వద్ద ఎమ్మెల్యే



బాలాజీ నగర్‌లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న స్థానికులు



సెల్ఫీ విత్ గణేశా..



నిత్య పూజయ్య కడప



బి. ప్రశాంత్, రామాంజనేయపురం



ప్రియాంక, చిన్నచౌక్



శివకాంత్, ఆలంఖాన్ పల్లె



నాగూర్, ఆలంఖాన్ పల్లె.



నాగవేణి కడప

భక్తిశ్రద్ధలతో గణపతి హోమం

కడప కల్చరల్ : బెల్లంమండివీధిలోని రావి చెట్టు వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం ఎదుట శనివారం మహాగణపతి హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక భక్తులు వేద పండితుల సూచనల మేరకు భక్తులు హోమం నిర్వహించారు. వేద పండితులు వారికి హోమం విశిష్ఠత, హోమం నిర్వహిస్తే లభించే పుణ్యం గురించి వివరించారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.

‘ప్లానింగ్ అండ్ ద పూర్’ గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
   1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
   3) వినియోగదార్లు
   4) రుణగ్రస్తులు
2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
   1) చిన్న రైతులకు
   2) గ్రామ చేతిపనివారికి
   3) చిరు వ్యాపారులకు
   4) పైవేవీకావు
3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
   1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
   2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
   3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
   4) పైవన్నీ
4. భారత్‌లో ‘లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)’ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
   1) 1991 2) 1995
   3) 1997 4) 2001
5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
   1) 1973 2) 1975
   3) 1977 4) 1976
6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
   1) అధిక జనసాంద్రత
   2) మూలధన కొరత
   3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
   4) స్వల్ప తలసరి ఆదాయం
7. ‘బాంబే ప్రణాళిక’కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
   2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
   3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
   4) పైవన్నీ
8. ‘దీర్ఘదర్శి ప్రణాళిక’కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
   ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
   బి) సత్వర ఆర్థిక వృద్ధి
   సి) సాంఘిక న్యాయం లక్ష్యం
   డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
   1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
   3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి
9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
   వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
   1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
   2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
   3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
   4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు
10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1960 2) 1965
    3) 1970 4) 1968
11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
    1) వెనుకబాటు తనం
    2) సాంకేతిక పురోగతి
    3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు
12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
    1) అరుణ్ జైన్
    2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
    4) ఎల్.కె. ఝా
13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యాలున్న ప్రాంతాలకు పరిమితమైనవి?
    1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
    2) నీటి పారుదల సౌకర్యాలు
    3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
    4) పంటల మార్పిడి సౌకర్యాలు
14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
    1) వస్తువులు 2) పెట్టుబడులు
    3) సాంకేతిక పరిజ్ఞానం
    4) పైవన్నీ
15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
    1) మందకొడి ద్రవ్యోల్బణం
    2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
    3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
    4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
    1) రష్యా 2) జపాన్
    3) అమెరికా 4) నార్వే
17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
    1) 1933 2) 1934
    3) 1935 4) 1936
18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
    2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
    3) నిలకడతో కూడిన వృద్ధి
    4) అసమానతలతో తగ్గింపు
19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
    1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
    2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
    3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
    4) పైవన్నీ సరైనవే





20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
    1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
    2) విశ్రాంత ఉద్యోగులు
    3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
    4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం
21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
    1) జమీందారీ విధానం
    2) మహల్వారీ విధానం
    3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు
22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
    2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
    3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
    4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది
23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
    1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
    2) ఆదాయ అసమానతలు
    3) అధిక జనాభా పెరుగుదల
    4) అధిక నిరక్షరాస్యత
24. ‘ప్లానింగ్ అండ్ ద పూర్’ అనే గ్రంథాన్ని రాసిందెవరు?
    1) బి.ఎస్. మిన్‌హాస్
    2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగదత్
    4) అమర్త్యసేన్
25. ‘కిసాన్ క్రెడిట్ కార్డ్’ పథకాన్ని సూత్రీకరించింది?
    1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
    3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్
26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
    1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
    2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
    3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
    4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం
27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
    1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
    3) ఒడిశా 4) రాజస్థాన్
28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
    1) ఎక్సైజ్ పన్ను
    2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
    4) సంపద పన్ను
29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
    1) తక్కువ ఉత్పాదకత
    2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
    3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
    4) పైవన్నీ
30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
    1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
    2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
    3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
    4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం
31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
    1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
    2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
    3) శిశుమరణాల రేటును తగ్గించాలి
    4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి
32. జతపరచండి.
    జాబితా - I
    i) నారిమన్ కమిటీ
    ii) సరయూ కమిటీ
    iii) మల్హోత్రా కమిటీ
    iv) నరసింహం కమిటీ
    జాబితా-II
    a) లీడ్ బ్యాంక్ పథకం
    b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
    c) బీమా రంగ సంస్కరణలు
    d) బ్యాంకింగ్ సంస్కరణలు
    1) i-a, ii-b, iii-c, iv-d
    2) i-b, ii-c, iii-d, iv-a
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-d, ii-a, iii-b, iv-c
33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

    1) i-a, ii-b, iii-c, iv-d
    2) i-b, ii-c, iii-d, iv-a
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-d, ii-a, iii-b, iv-c
34. జతపరచండి.
    జాబితా-I
    i) పుర నమూనా
    ii) భారీ పరిశ్రమల వ్యూహం
    iii) మానవ అభివృద్ధి సూచిక
    iv) నవకల్పనల వృద్ధి రేటు
    జాబితా-II
    a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
    b) మహలనోబిస్
    c) మహబూబ్ హక్
    d) షుంపీటర్
    1) i-a, ii-b, iii-c, iv-d
    2) i-b, ii-c, iii-d, iv-a
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-d, ii-a, iii-b, iv-c
35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
    1) 91 రోజులు 2) 94 రోజులు
    3) 90 రోజులు 4) 95 రోజులు
36. జతపరచండి.
    జాబితా-I
    i) మహవీర్ త్యాగి సంఘం
    ii) భూతలింగం సంఘం
    iii) కె.ఎన్. రాజ్ సంఘం
    iv) సి.సి. ఛోక్స్ సంఘం
    జాబితా-II
    a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
    b) పన్ను విధానాల ఆధునికీకరణ
    c) వ్యవసాయంపై పన్ను
    d) ప్రత్యక్ష పన్నులు
    1) i-b, ii-c, iii-d, iv-a
    2) i-a, ii-b, iii-c, iv-d
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-a, ii-b, iii-d, iv-c
37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
    1) భూటాన్ 2) బంగ్లాదేశ్
    3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్
38. ‘వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది’ అని పేర్కొన్న వారెవరు?
    1) ఎ.జి.బి. ఫిషర్
    2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
    4) అమర్త్యసేన్
39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
    1) 1969 2) 1970
    3) 1968 4) 1971
40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
    1) 1956 2) 1948
    3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh
   4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble



BANK POs, Clerks & Groups

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్, నందికొట్కూరు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి మ్యాథమెటిక్స్ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:

7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ప్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties



b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b




దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సులో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది




చాపాడు: నీటమునిగిన పసుపు పంట


ఎర్రగుంట్ల: పొట్లదుర్తిలో ఇళ్ల మధ్య చేరిన వర్షపునీరు


జమ్మలమడుగు: వర్షపు నీటితో నిండిన ఆర్టీసీ బస్టాండ్


చాపాడు: సీతారామాపురం వద్ద నీట మునిగిన వంతెన


జలమయమైన కడప కోటి రెడ్డి సర్కిల్


రాజుపాలెం: వెంగలాయపల్లె వద్ద ఉధ్ధృతంగా ప్రవహిస్తున్న వర్షపు నీరు


చెన్నూరు: పెన్నాలో పరవళ్లు తొక్కుతున్న నీటి ప్రవాహం

కుండపోత


ఎర్రగుంట్ల: ఉధృతంగా ప్రవహిస్తున్న తిప్పలూరు వంక

- జిల్లా అంతటా వానలు
- 22 మండలాల్లో కుంభవృష్టి
- పులివెందుల, ముద్దనూరు, రైల్వేకోడూరు డివిజన్లలో తక్కువ వర్షపాతం
- వేరుశనగ, పత్తి, కంది, జొన్న, ఉద్యాన పంటలకు మేలంటున్న అధికారులు

కడప అగ్రికల్చర్ :

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. తుంపర జల్లులతో ప్రారంభమైన వానలు గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు దడిపట్టి కురిసింది. ఈక్రమంలో మైదుకూరు, దువ్వూరు, ఖాజీపేట, పెద్దముడియం, చాపాడు, వల్లూరు, కడప, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, ఎర్రగుంట్ల, రాజుపాలెం, చెన్నూరు, సిద్ధవటం మండలాల్లో 1.7 సెంటీమీటర్ల నుంచి 9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పులివెందుల, ముద్దనూరు, రైల్వేకోడూరు, రాజంపేట వ్యవసాయ డివిజన్లలోని పలు మండలాల రైతుల ఖర్మేమోగాని పదును (35–45 మి.మీ) కంటే మించి వర్షం కురవలేదు. కడప, చింతకొమ్మదిన్నె, కమలాపురం, వల్లూరు, ఖాజీపేట, ఎర్రగుంట్ల, మైదుకూరు, దువ్వూరు, రాజుపాలెం, చాపాడు, పెద్దముడియం, చెన్నూరు, సిద్ధవటం, పెండ్లిమర్రి మండలాల్లో వర్షం అధికంగా కురవడంతో అక్కడ సాగు చేసిన జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర, పత్తి, పసుపు, తమలపాకు, పూల తోటల్లో తేమ ఎక్కువై తెగుళ్ల విజృంభించే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

25వ తేదీ నమోదైన వర్షపాతం వివరాలు


కొండాపురం 28.2 మిల్లీమీటర్లు, మైలవరం 62.6, పెద్దముడియం 145.2, రాజుపాలెం 90.0, దువ్వూరు 150.8, మైదుకూరు 120.2, బీమఠం 18.8, బి.కోడూరు 32.2, కలసపాడు 40.2, పోరుమామిళ్ల 61.2, బద్వేలు 80.2, గోపవరం 66.0, ఖాజీపేట 174.0, చాపాడు 126.0, ప్రొద్దుటూరు 81.2, జమ్మలమడుగు 59.2, ముద్దనూరు 62.6, సింహాద్రిపురం 18.4, లింగాల 15.2, పులివెందుల 38.2, వేముల 45.2, తొండూరు 29.8, వీరపునాయునిపల్లె 22.2, ఎర్రగుంట్ల 96.2, కమలాపురం 50.2, వల్లూరు 108.8, చెన్నూరు 188.8, అట్లూరు 50.2, ఒంటిమిట్ట 58.4, సిద్ధవటం 102.2, కడప 154.4, చింతకొమ్మదిన్నె 100.2, పెండ్లిమర్రి 96.6, వేంపల్లె 72.4, చక్రాయపేట 62.8, లక్కిరెడ్డిపల్లె 69.6, రామాపురం 57.2, వీరబల్లి 38.6, రాజంపేట 52.6, నందలూరు 43.8, పెనగలూరు 17.8, చిట్వేలు 27.2, రైల్వేకోడూరు 19.8, ఓబుళవారిపల్లె 35.2, పుల్లంపేట 55.0, టి సుండుపల్లి 48.6, సంబేపల్లె 43.0, చిన్నమండెం 50.0, రాయచోటి 56.4, గాలివీడు 70.6, కాశినాయన 36.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

పంటలకు ఊపిరిపోసిన వర్షం

జిల్లాలో ఈ ఖరీఫ్‌లో అన్ని రకాల పంటలు కలిపి 60,335 హెక్టార్లలో సాగయ్యాయి. గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు కురిసిన వానలు పంటలకు ఊపిరిపోశాయని జేడీఏ ఠాకూర్‌నాయక్ తెలిపారు. రాయచోటి, లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ డివిజన్లలో జూలై నెలలో సాగు చేసిన వేరుశనగ పంట ఈ వానలకు మంచి దిగుబడి వస్తుందన్నారు. అలాగే పత్తి, జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర, కంది, అలసంద, పొద్దుతిరుగుడు, ఆముదం తదితర పంటల్లో దిగుబడులు రావడానికి అవకాశం ఉందన్నారు.


కడప నగరం.. వర్షపు నీటిలో బతుకు బండిని లాగుతున్న వృద్ధుడు


లింగాల: కొమ్మన్నూతలలో భారీ వర్షానికి కూలిన ఇల్లు


చింతకొమ్మదిన్నె: పాలకొండపై నుంచి జాలువారుతున్న వర్షపు నీటి అందాలు



కడప ఆర్టీసీ ఆర్.ఎం ఆఫీసు ఎదుట నీట మునిగిన ప్రధాన రహదారి

వైభవోపేతం... పవిత్రోత్సవం

తాళ్లపాక, పులివెందులలో విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో శ్రీరంగనాథ స్వామి మూలవిరాట్



పులివెందుల పట్టణ సమీపంలోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో నూలుపూజ పవిత్రోత్సవాలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శ్రీరంగనాథుడు సతీసమేతుడై చంద్రప్రభపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయదారులతో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్‌శర్మ స్వామివారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ప్రతి ఏడాది వినాయక చవితి మరుసటి రోజు నుండి 9రోజుల పాటు శ్రీరంగనాథుని ఆలయంలో నూలుపూజ పవిత్రోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. - పులివెందుల టౌన్

చంద్రప్రభపై కొలువుతీరిన శ్రీరంగనాథుడు


తాళ్లపాకలో చెన్నకేశవస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలకు టీటీడీ శ్రీకారం చుట్టింది. ఈనెల 26 నుంచి 28 వరకు ఈ పవిత్రోత్సవాలను నిర్వహించనున్నారు. పవిత్రోత్సవాలలో భాగంగా సోమవారం చుతుష్టార్చన, యాగశాలపూజ, పవిత్రప్రతిష్ట నిర్వహించనున్నారు. ఈ పవిత్రోత్సవాలు ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతియేడాది మూడురోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా టీటీడీ నిర్వహిస్తోంది. - తాళ్లపాక (రాజంపేట)



చెన్నకేశవస్వామి ఆలయంలో పవిత్రోత్సవాల పూజ



తాళ్లపాకలో పవిత్రోత్సవాలలో భాగంగా శనివారం యాగశాల పూజ చేస్తున్న దృశ్యం



ప్రొద్దుటూరులో ప్రత్యేక అలంకరణలో గణనాథుడు






కడప నగరంలో భారీ అగరబత్తి వెలిగిస్తున్న కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే అంజద్‌బాషా

వినాయక చవితి.. ఊరంతా సందడి.. గణనాథుడికి ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా.. భక్తి గీతాలు ఆలపించారు. పిండి వంటలు చేసి నైవేద్యం సమర్పించారు.. కోరిన కోరికలు తీర్చవయ్యా.. అంటూ వేడుకున్నారు. విఘ్నాలు తొలగించి విజయం ప్రసాదించు స్వామి మొక్కుకున్నారు. గణపతి బొప్ప మోరియా.. అంటూ పాటలు పాడారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. - కడప కల్చరల్, ఫొటోలు: బెల్లం రవికుమార్



రైల్వేకోడూరులో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల



కడపలో ప్రత్యేక అలంకరణలో వినాయకుడు

వక్రతుండ మహాకాయ



నిమజ్జనం రోజున జాగ్రత్తలు పాటించాలి

- అశ్లీల నృత్యాలు వద్దు
- జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ

కడప అర్బన్ : వినాయక విగ్రహాల మండపాల వద్ద, నిమజ్జనం రోజు ఊరేగింపులో ఎలాంటి అశ్లీల నృత్యాలు నిర్వహించరాదని జిల్లా ఎస్పీ బాబూజీ అట్టాడ పేర్కొన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిమజ్జనానికి వెళ్లేటపుడు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మార్గ మధ్యలో ఏవైనా విద్యుత్‌వైర్లుగానీ, ట్రాన్స్‌ఫార్మర్లుగానీ తక్కువ ఎత్తులో ఉన్నట్లయితే తగిన ముందుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జన వాహనంలో పరిమితికి మించి ఎవరినీ అనుమతించరాదన్నారు. ఊరేగింపులో వాడే వాహనాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, వాటి తనిఖీ పూర్తయిన తర్వాతనే ఊరేగింపు ప్రారంభించాలన్నారు. నిమజ్జనం రోజున చిన్న పిల్లలను తీసుకు వెళ్లరాదన్నారు. విగ్రహంపెట్టిన వాహనం నడిపే డ్రైవరు ఎటువంటి పరిస్థితిలో మద్యం సేవించరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.



పులివెందులలో పూజల్లో పాల్గొన్న ఎంపీ అవినాష్‌రెడ్డి



రాయచోటిలో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



కమలాపురంలో నిమజ్జనం సందర్భంగా యువత కేరింత

పత్ర గణపతి



కడప నగరంలోని జాహ్నవి హ్యాపీహవర్స్ ప్లేస్కూల్‌లో చిన్నారులు రూపొందించిన ఏకో దంతుడు ఆకట్టుకున్నాడు. బాదం, మందార. రాగి ఆకులతో చిన్నారులు చేసిన వినాయకుని ఆకృతి అందరినీ ఆలోచింపజేసింది. - వైవీయూ

మీల్‌మేకర్ గణనాథుడు



కడప నగరంలోని ఊరగాయల వీధిలో మీల్‌మేకర్‌తో గణపతిని రూపొందించారు. ప్రత్యేకంగా ఉన్న ఈ వినాయకుడిని జనం ఆసక్తిగా తిలకిస్తున్నారు. - కడప కల్చరల్

ఘనంగా కల్యాణం

కడపలోని బెల్లమండివీధిలోని వినాయకస్వామి ఆలయం వద్ద శనివారం గణనాథుడి కల్యాణం ఘనంగా జరిగింది. పురోహితుల ఆధ్వర్యంలో భక్తులు రెండు భాగాలుగా విడిపోయి సిద్ధి, బుద్ధి అమ్మవార్ల పక్షాన ఒక బృందం, స్వామి పక్షాన మరొక బృందం కల్యాణ క్రతువును నిర్వహించారు. - కడప కల్చరల్



స్వామి, అమ్మవార్ల ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకుడు

చవితి వేడుకల్లో ఐక్యతా రాగం

మంచి సాంప్రదాయానికి శ్రీకారం చుడుతున్న జనం

మనుషుల మధ్య ఆత్మీయతలు, అనురాగాలు కనుమరుగవుతున్నాయన్న ఆందోళన ప్రస్తుతం అందరిలోనూ నెలకొంది. అయితే ఇందులో వాస్తవాలు, అవాస్తవాలు ఎలా ఉన్నా, ప్రస్తుతం జరుగుతున్న వినాయక చవితి వేడుకల్లో మాత్రం ఎక్కడ చూసినా ఐక్యతా భావం కనిపిస్తోంది. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని అన్ని వర్గాల ప్రజలు తమ, తమ ప్రాంతాల్లో స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని కలిసి మెలసి పూజలు నిర్వహిస్తున్నారు. అంతే కాక అన్నదాన కార్యక్రమాల పేరిట మహిళలంతా ఒక చోటికి చేరి వంటలు చేసుకొని సహఫంక్తి భోజనాలు చేస్తున్నారు. ఇదిలావుంటే వంటలు చేయడంలో పురుషులు సైతం భాగస్వామ్యులు అవుతుండటం ప్రత్యేకంగా చెప్పకోవాల్సిన విషయం. ఒకప్పుడు వినాయక చవితి పండుగను ఎవరి ఇళ్ళలో వారే చేసుకునేవారు. ఇప్పుడు అన్ని ప్రాంతాల్లోని ప్రజలు సొంత కుటుంబ సభ్యుల్లా వినాయక చవితి వేడుకను జరుపుకుంటుండటంతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం కనిపిస్తోంది. - రాజంపేట టౌన్




అన్నదానం కోసం కూరగాయలను సిద్ధం చేస్తున్న మహిళలు



వంట చేసే పనిలో నిమగ్నమైన పురుషులు



అన్నం వడ్డిస్తున్న యువకులు



హరికథా గానం

జిల్లాలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పలుచోట్ల విగ్రహ వేదికల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏడు రోడ్ల కూడలిలో హరికథ గానం ఆకట్టుకుంది. - కడప కల్చరల్